JAYABHERIDAILY.COM
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రభాత
# జయభేరి
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి
మేడ్చల్ - మల్కాజిగిరి । శనివారం 28-02-2026
Medchal - Malkajgiri । Saturday 28-02-2026
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
Follow: jayabherinews
సంపుటి : 02 । సంచిక : 273
పేజీలు : 8 । వెల : 5
Vol. 02 । Issue 273 । Pages : 8 । ₹: 5

విలేకర్లు కావలెను
మీకు జర్నలిజంలో ఆసక్తి ఉందా?
సమస్యల్ని ప్రశ్నించేందుకు సరైన అస్త్రం కోసం ఎదురు చూస్తున్నారా?
మీకు అవకాశం కల్పించేందుకు మేము సిద్ధంగా ఉన్నాం..!
ప్రభుత్వానికి ప్రజలకి మధ్య వారధిగా ఉంటూ..
డిజిటల్ మీడియా రంగంలో సరికొత్త హంగులతో మీ అరచేతిలో...
"జయభేరి" తెలుగు దినపత్రిక.. నీకో చక్కని వేదికగా నిలుస్తుంది...
9391 544 889
call me
jayabheripaper@gmail.com


## పాకిస్థాన్ బోర్డర్‌లో హెలికాప్టర్
# ప్రచండ్‌లో విహరించిన రాష్ట్రపతి ముర్ము



**జయభేరి, న్యూ డిల్లీ, ఫిబ్రవరి 27 :**

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఇవాళ లైట్ కంబాట్ హెలికాప్టర్ ప్రచండ్‌లో విహరించారు. సుమారు 25 నిమిషాల పాటు ఆమె సోర్టీ నిర్వహించారు. భారత్, పాకిస్థాన్ బోర్డర్‌లో ఉన్న జైసల్మేర్ జిల్లాలో ముర్ము విహరించారు. జైసల్మేర్ ఎయిర్ ఫోర్స్ స్టేషన్ నుంచి హెలికాప్టర్ టేకాఫ్ తీసుకున్నది. టేకాఫ్‌కు ముందు ఆ హెలికాప్టర్ గురించి రాష్ట్రపతి ముర్ముకు కెప్టెన్ బ్రీఫింగ్ ఇచ్చారు. కాక్‌పిట్ నుంచి ఆమె చేతులు ఊపారు. సైనిక దళాల సుప్రీం కమాండర్ హోదాలో ముర్ము విహరించారు.స్వయం సమృద్ధికి శక్తివంతమైన సంకేతంగా ప్రచండ హెలికాప్టర్ నిలుస్తుందని, జైసల్మేర్ జిల్లాలో విహరిస్తున్నానని, మన వీరోచిత సైనికులకు హృదయపూర్వక గ్రీటింగ్స్ చెబుతున్నానని ముర్ము ఆ హెలికాప్టర్ కాక్‌పిట్ నుంచి సందేశం వినిపించారు.
సైనికులకు సెల్యూట్ చేస్తున్నానని, జై హింద్, జై భారత్ అని ఆమె అన్నారు. పోఖ్రాన్ ఫైరింగ్ రేంజ్ సమీపంలో హెలికాప్టర్ చక్కర్లు కొట్టింది. ఇక్కడే ఇవాళ సాయంత్రం వాయు శక్తి పేరుతో విన్యాసాలు నిర్వహించనున్నారు.ఇవాళ్టి సోర్టీతో యుద్ధ హెలికాప్టర్‌లో ప్రయాణించిన తొలి భారత రాష్ట్రపతిగా ముర్ము రికార్డు క్రియేట్ చేశారు. గత ఏడాది అక్టోబర్‌లో ఆమె అంబాలా ఎయిర్ ఫోర్స్ స్టేషన్ నుంచి రఫేల్ యుద్ధ విమానంలో విహరించిన విషయం తెలిసిందే. 2023 ఏప్రిల్‌లో ఆమె సుఖోయ్ 30 ఎంకేఐ ఫైటర్ ప్లేన్‌లో ఎగిరారు. హిందుస్తాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ సంస్థ ఎల్‌సీహెచ్ ప్రచండ హెలికాప్టర్‌ను నిర్మించింది. పూర్తిగా స్వదేశీ పరిజ్ఞానంతో దీన్ని డిజైన్ చేసి డెవలప్ చేశారు. అడ్వాన్స్‌డ్ ఏవియానిక్స్, స్టీల్త్ ఫీచర్స్, నైట్ అటాక్ కెపాసిటీ, ఎయిర్ టు ఎయిర్ మిస్సైల్స్ తీసుకెళ్లే సామర్థ్యం దీనికి ఉన్నది.

## మార్చ్ 3 న చంద్ర గ్రహణం





**జయభేరి, హైదరాబాద్, ఫిబ్రవరి 27 :**

చంద్ర గ్రహణం ఫాల్గున శుక్ల పూర్ణిమా మంగళవారము 03032026 నాడు సింహ రాశిలో పూర్వఫల్గునీ నక్షత్రమున కేతుగ్రస్త చంద్రగ్రహణం సంభవించును.స్పర్శ కాలం పగలు 03:20,సూర్యాస్తమయం (హైదరాబాద్) సాయంత్రం 06:23,మోక్ష కాలం రాత్రి 06:47,మొత్తం పుణ్యకాలం 00:24 గ్రహణ ఆరంభము ప గం. 03:20 అయినను పుణ్య కాలము మాత్రం సూర్యాస్తమయము/ చంద్రోదయం నుండి ప్రారంభమగును.

## చిలుకూరు ఆలయ ప్రధాన అర్చకులు మృతి

- సంతాపం వ్యక్తం చేసిన సీఎం రేవంత్



**జయభేరి, హైదరాబాద్ :**

ప్రముఖ పుణ్యక్షేత్రం చిలుకూరు శ్రీ బాలాజీ ఆలయ ప్రధాన అర్చకులు సౌందర రాజన్ మరణించారన్న వార్త తెలిసి ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం అధ్యాపకుడిగా, రిజిస్ట్రార్గా ఎంతో మంచి పేరు గడించిన సౌందర రాజన్ ఆధ్యాత్మిక చైతన్యం విస్తరింపజేయడంలో కీలక పాత్ర పోషించారని అన్నారు. చిలుకూరు శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయానికి ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చారని కొనియాడారు. సౌందర రాజన్ ఆత్మకు శాంతి చేకూరాలని, ఈ దుఃఖ సమయంలో వారి కుటుంబానికి మనోధైర్యం కల్పించాలని భగవంతుడిని ప్రార్థించారు. సౌందర రాజన్ మృతిపట్ల ముఖ్యమంత్రి అయన కుటుంబానికి, శ్రేయోభిలాషులకు సంతాపాన్ని, ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## ముగిసిన రెండు రోజుల పర్యటన

- భావోద్వేగ ప్రకటన చేసిన నరేంద్ర మోదీ..!



**జయభేరి, న్యూఢిల్లీ, ఫిబ్రవరి 27 :**

ఇజ్రాయెల్ పర్యటన సందర్భంగా తనకు లభించిన ఆత్మీయ ఆతిథ్యానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కృతజ్ఞతలు తెలిపారు. పర్యటన అంతటా చూపిన ఆప్యాయతకు ఇజ్రాయెల్ దేశానికి ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యంగా తనను ...మిగతాది 2 లో

## అరవింద్ కేజ్రీవాల్..
# సిసోడియాకు ఉపశమనం

- సీబీఐ అభియోగాలకు ఎలాంటి ఆధారాలు లేవని కోర్టు తమ తీర్పులో పేర్కొంది
- సీబీఐ అభియోగాలకు ఆధారాలు లేవని, దర్యాప్తు జరిగిన తీరుపై సైతం కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం



**జయభేరి, న్యూఢిల్లీ, ఫిబ్రవరి 27 :**

ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఆమ్ ఆద్మీ పార్టీ (AAP) జాతీయ కన్వీనర్, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ను ఈ కేసు నుంచి డిశ్చార్జ్ చేస్తూ రౌస్ అవెన్యూ కోర్టు శుక్రవారం కీలక తీర్పు వెలువరించింది. దాంతో రాజకీయంగా ఎంతో దుమారం రేపిన కేసు నుంచి కేజ్రీవాల్ కు ఊరట లభించింది. కోర్టు తనకు క్లీన్ చిట్ ఇచ్చిన విషయం తెలియగానే మీడియాతో మాట్లాడుతూ కేజ్రీవాల్ కన్నీళ్లు పెట్టుకున్నారు. తాను ఏ తప్పు చేయలేదని చెబుతూ భావోద్వేగాన్ని అదుపు చేసుకోలేక ఒక్కసారిగా ఏడ్చేశారు. ఎమ్మెల్సీ కవిత సహా 23 మందిపై కేసు కొట్టివేస్తూ కోర్టు ఊరట కలిగించింది.గత కొన్ని సంవత్సరాలుగా దేశ వ్యాప్తంగా దుమారం రేపిన ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో అరవింద్ కేజ్రీవాల్ తో పాటు మాజీ మంత్రి మనీష్ సిసోడియాకు రౌస్ అవెన్యూ కోర్టు క్లీన్ చిట్ ఇచ్చింది. సీబీఐ మోపిన అభియోగాల నుంచి వీరికి విముక్తి కల్పించింది. సీబీఐ అభియోగాలకు ఎలాంటి ఆధారాలు లేవని కోర్టు తమ తీర్పులో పేర్కొంది. బీజేపీ నేతలు ఈ వివాదాస్పద ఎక్సైజ్ పాలసీ కేసులో కేజ్రీవాల్ ...మిగతాది 2 లో



## కడిగిన ముత్యంలా బయటకు వచ్చాను

- న్యాయవ్యవస్థపై నమ్మకం నిలబడింది
- ఢిల్లీ లిక్కర్ కేసులో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవితకు క్లీన్ చిట్ ఇచ్చిన రౌస్ అవెన్యూ కోర్టు

**జయభేరి, న్యూఢిల్లీ, ఫిబ్రవరి 27 :**

ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితకు భారీ ఊరట లభించింది. దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న 23 మందికి ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు శుక్రవారం క్లీన్ చీట్ లభించింది. ఈ మేరకు రౌస్ అవెన్యూ కోర్టు కీలక తీర్పును వెలువరించింది. ఈ కేసులో కవితపై సీబీఐ అభియోగాలకు సంబంధించి సరైన ఆధారాలు లేవని కోర్టు అభిప్రాయపడింది. దాంతో రాజకీయ పార్టీ ఏర్పాటు దిశగా కవిత అడుగులు వేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. సొంతంగా పార్టీ పెట్టకపోతే, మరో కీలక పార్టీలో చేరి తెలంగాణ ప్రయోజనాల కోసం తన పోరాటం కొనసాగిస్తారని సైతం వినిపిస్తోంది. ఈ కేసును విచారించిన సిబిఐ ప్రత్యేక కోర్టు జడ్జి జితేందర్ సింగ్ సంచలన ఉత్తర్వులు జారీ చేశారు. కవితతో పాటు ఈ కేసులో నిందితులుగా ఉన్న వారిపై సిబిఐ నమోదు చేసిన అభియోగాలన్నిటిని ...మిగతాది 2 లో




## పేదరికం నుండి వచ్చిన వారు రూల్స్ పక్కన పెట్టైనా పని చేస్తారు

- కష్టం తెలియని వారు అధికారులైతే వారికి మానవతా కోణం ఉండదు
- ఈటల రాజేందర్, ఎంపీ

**జయభేరి, మేడ్చల్, ఉప్పల్ :**

ఉప్పల్ అసెంబ్లీ నియోజకవర్గం, మల్లాపూర్ లో టెక్నిప్ ఎఫ్ఎంసీ సహకారంతో నిర్మిస్తున్న "మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల" భూమి పూజ కార్యక్రమంలో ఎంపీ ఈటల రాజేందర్, ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఈటల రాజేందర్ మాట్లాడుతూ టెక్నిప్ ఎఫ్ఎంసీ కంపెనీ నిధులతో( 1.8 కోట్లు) ఈ స్కూల్ అభివృద్ధి చేయడం సంతోషం. సీఎస్ఆర్ నిధులు మౌలికవసతులకు ఖర్చు చేయాలని కేంద్రం నిబంధనలు తీసుకురావడం వల్ల దేశంలో అనేక కార్యక్రమాలు జరుగుతున్నాయని అన్నారు. ఈరోజుల్లో విద్య చాలా ఖరీదు అయ్యింది.

## అవినీతి-అరాచకమే కాంగ్రెస్ పాలన జోడెడ్లు

- ప్రజల విశ్వాసం గులాబీ జెండాపైనే — నడిగడ్డ స్ఫూర్తి రాష్ట్రానికి కావాలి
- మళ్లీ కేసీఆర్ నాయకత్వంలో గులాబీ జెండా ఎగురుతుంది
- తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ కౌన్సిలర్లకు సన్మానం — ఆలంపూర్ విజేతలకు కేటీఆర్ అభినందనలు




**జయభేరి, హైదరాబాద్, ఫిబ్రవరి 27 :**

ఆలంపూర్ నియోజకవర్గంలో విజయం సాధించిన కౌన్సిలర్లను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామి రెడ్డి, ఎమ్మెల్యే విజయుడు తదితర ముఖ్య నేతలు పాల్గొననున్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ... ...మిగతాది 2 లో

## ముగిసిన అయేషా మీరా అంత్యక్రియలు

- 19 ఏళ్ల తర్వాత ..




**జయభేరి, విజయవాడ, ఫిబ్రవరి 27 :**

19ఏళ్ల నిరీక్షణ ఫలించలేదు. రెండు దశాబ్దాల కడుపుకోతకు న్యాయం దక్కలేదు. ఇప్పుడు వారి చేతిలో కూతురు అవశేషాలు తప్ప ఏదీ మిగల్లేదు. ఆయేషా మీరా తల్లిదండ్రులు పుట్టెడు ధుఃఖంతో.. విషణ్ణ వధనంతో సీబీఐ కోర్టులో ఆమె అవశేషాల కోసం నిలబడడం అందర్నీ కలచివేసింది.

# అమెరికాను మించి ఇజ్రాయెల్

...మిగతాది 2 లో

# అమెరికాను మించి ఇజ్రాయెల్

▸▸ మొదటిపేజీ తరువాయి

## అరవింద్ కేజ్రీవాల్.. సిసోడియాకు ఉపశమనం

సహా పలువురు ఆప్ నేతలపై తీవ్ర విమర్శలు చేశారు. ముఖ్యంగా ఈ లిక్కర్ పాలసీ కేసు ఆరోపణలు, కేజ్రీవాల్ సహా ఆప్ మంత్రులు జైలుకున వెళ్లడంతో పార్టీ ప్రతిష్ఠ మసకబారింది. ఈ పరిణామాలతో ఢిల్లీలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించిందని తెలిసిందే. శుక్రవారం లిక్కర్ పాలసీ కేసు విచారణ కోసం కేజ్రీవాల్ అంతకుముందే రౌస్ అవెన్యూ కోర్టుకు చేరుకున్నారు. కోర్టు హాలులో జరిగిన ఈ ప్రొసీడింగ్స్ అందరి దృష్టిని ఆకర్షించాయి. ఆప్ నేతలు, మద్దతుదారులు ఆశించినట్లుగానే కోర్టు వారికి ఊరట కలిగిస్తూ క్లీన్ చిట్ ఇచ్చేసింది.ఈ కేసులో ఢిల్లీ మాజీ డిప్యూటీ సీఎం మనీశ్ సిసోడియాతో మొత్తం 23 మందికి రౌస్ అవెన్యూ కోర్టు ఊరట కలిగించింది. లిక్కర్ పాలసీ కేసులో ఇరుపక్షాల వాదనలు విన్న అనంతరం, ఢిల్లీ ఎక్సైజ్ పాలసీకి సంబంధించిన ప్రొసీడింగ్స్లో కేజ్రీవాల్కు ఉపశమనం కలిగిస్తూ కేసు నుంచి ఆయనను డిశ్చార్జ్ చేసింది. సీబీఐ అభియోగాలకు ఆధారాలు లేవని, దర్యాప్తు జరిగిన తీరుపై సైతం కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. తాను ఏ తప్పు చేయలేదని, ఉద్దేశపూర్వకంగానే ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో తమను ఇరికించారని కేజ్రీవాల్ అన్నారు. ఆమ్ ఆద్మీ పార్టీ నేతలు నిజాయితీపరులని, ఏ తప్పు చేయకున్నా రాజకీయ కక్షలతోనే తమను కేసుల్లో ఇరికించి, జైలుకు పంపి ఇబ్బంది పెట్టారని ఆరోపించారు. చివరకు కోర్టులో తమకు న్యాయం దక్కిందని, తనతో పాటు ఆరోపణలు ఎదుర్కొన్న అందరూ ఏ తప్పు చేయలేదని తేలిందన్నారు. రాజకీయంగా ఎదుర్కోవాలి, కానీ ఉద్దేశపూరితంగా కేసుల్లో ఇరికించి వ్యక్తిగత ప్రతిష్టను దెబ్బతీయడం సరికాదని హితవు పలికారు.

## కడిగిన ముత్యంలా బయటకు..

రౌస్ అవెన్యూ కోర్టు కొట్టివేసింది. సీబీఐ సహా దర్యాప్తు సంస్థ దాఖలు చేసిన ఛార్జిషీటులో నిందితులు తప్పు చేశారని నిరూపించడానికి తగిన సాక్ష్యాధారాలు లేవని న్యాయమూర్తి స్పష్టం చేశారు.దాదాపు మూడేళ్లపాటు కొనసాగిన ఢిల్లీ లిక్కర్ పాలసీ స్కామ్ కేసులో కోర్టు తీర్పు కవితకు బిగ్ రిలీఫ్ అని చెప్పవచ్చు. కవితతో పాటు ఈ కేసులో ఉన్న మిగతా 22 మంది నిందితులకు కూడా ఈ ఉత్తర్వులతో ఊరట లభించినట్లయింది. రాజకీయంగా కూడా ఈ పరిణామం తెలుగు రాష్ట్రాల్లో హాట్ టాపిక్గా మారింది. కోర్టు తీర్పు అనంతరం పలువురు కవిత నివాసానికి చేరుకుని ఆమెకు అభినందనలు తెలిపారు.అరవింద్ కేజ్రీవాల్, మనీష్‌సిసోడియా, కవిత కల్వకుంట్ల, కుల్దీప్ సింగ్, నరేందర్ సింగ్, విజయ్ నాయర్, అభిషేక్ బోయినపల్లి, అరుణ్ రామచంద్ర పిళ్ళై, మూత గౌతం, సమీర్ మహేంద్రు, అమన్దీప్ సింగ్ దాల్, అర్జున్ పాండే, గోరంట్ల బుచ్చిబాబు, శరత్ చంద్రా రెడ్డి, రాజేష్ జోషి, దామోదర్ ప్రసాద్ శర్మ, ప్రిన్స్ కుమార్, అరవింద్ కుమార్ సింగ్, చంప్రీత్ సింగ్ రాయత్, దుర్గేష్ పాఠక్, అమిత్ అరోరా, వినోద్ చౌహాన్, ఆశిష్ చాంద్ మథుర్.అరవింద్ కేజ్రీవాల్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఢిల్లీ ప్రభుత్వం 2021 నవంబర్ 17న కొత్త మద్యం పాలసీని అమల్లోకి తీసుకువచ్చింది. అయితే, ఈ విధానం ద్వారా అవకతవకలు, స్కామ్ జరిగిందని ఆరోపణలు రావడంతో, 2022 సెప్టెంబరు చివరి నాటికి ఢిల్లీ ప్రభుత్వం ఆ పాలసీని వెనక్కి తీసుకుంది. ఈ మధ్య కాలంలోనే మద్యం లైసెన్సుల కేటాయింపులో, ఎక్సైజ్ పాలసీ సవరణలో భారీ అక్రమాలు జరిగాయని, ఆమ్ ఆద్మీ పార్టీ (AAP) నేతలు మనీలాండరింగ్కు పాల్పడ్డారని కేంద్ర దర్యాప్తు సంస్థలు సీబీఐ, ఈడీ ఆరోపించాయి.ఈ వ్యవహారంలో లైసెన్సాదారులకు నిబంధనలకు విరుద్ధంగా ప్రయోజనం చేకూర్చి, అందుకు ప్రతిఫలంగా నిందితులు భారీ మొత్తంలో ముడుపులు అందుకున్నట్లు సీబీఐ, ఈడీలు తమ దర్యాప్తులో పేర్కొన్నాయి. ఈ కుంభకోణం ఆరోపణలపై మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్, మాజీ ఉప ముఖ్యమంత్రి మనీష్‌సిసోదియా, ఇతర ఆప్ నేతలతో పాటు తెలంగాణకు చెందిన ఎమ్మెల్సీ కవితలను అధికారులు పలు సందర్భాలలో అరెస్టు చేశారు. సుదీర్ఘ విచారణ, జైలు శిక్ష అనంతరం ఈ నేతలు బెయిల్పై విడుదలయ్యారు.

## కాంగ్రెస్ పాలన జోడెడ్లు

ఆలంపూర్, ఐజ, గద్వాల, వడ్డేపల్లి ప్రాంతాల్లో బీఆర్ఎస్‌కు ప్రజలు అందించిన మద్దతు విశేషమని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పటికీ నడిగడ్డలో మాత్రం ప్రజల విశ్వాసం ఇప్పటికీ బీఆర్ఎస్‌పైనే ఉందని పేర్కొన్నారు. సర్పంచ్ ఎన్నికల నుంచి మున్సిపల్ ఎన్నికల వరకు మెజారిటీ స్థానాలు గెలుచుకోవడం పార్టీ బలాన్ని నిరూపిస్తోందన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం అరాచక పాలన నడుస్తోందని కేటీఆర్ విమర్శించారు. నాగర్‌కర్నూల్‌లో రెండు నెలల పాప మరణ ఘటన, కోదాడలో దళిత యువకుడు కర్ల రాజేష్‌లాకప్ డెత్ వంటి ఘటనలు ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమన్నారు. ఖమ్మం వెలుగుమట్లలో ఇళ్ల కూల్చివేతలు ప్రజలను రోడ్డున పడేసిన దారుణ చర్యలని ఆక్షేపించారు. కేసీఆర్ నాయకత్వంలో గతంలో అభివృద్ధి, సంక్షేమం రెండు జోడెడ్లలా ముందుకు సాగాయని, కానీ ప్రస్తుతం రాష్ట్రంలో అవినీతి, అరాచకం జోడెడ్లుగా మారాయని ఆయన విమర్శించారు. చెక్ డ్యామ్‌లు పేల్చడం, పల్లె ప్రకృతి వనాల్లో చెట్ల నరుకులు వంటి చర్యలు రాష్ట్రాన్ని వెనక్కి నెడుతున్నాయని అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయలేదని, రైతు బంధు, ఎరువుల సరఫరా వంటి అంశాల్లో రైతులను తీవ్రంగా నిరాశ పరిచిందని కేటీఆర్ పేర్కొన్నారు. ప్రజలకు ఇప్పుడు కాంగ్రెస్ నిజ స్వరూపం అర్థమైందన్నారు. నడిగడ్డ స్ఫూర్తి రాష్ట్రం మొత్తం వ్యాపించాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. ఎమ్మెల్సీ చల్ల వెంకట్రామి రెడ్డి ప్రజల సమస్యలపై అంకితభావంతో పనిచేసే నాయకుడని, ఎమ్మెల్యే విజయుడు కూడా అదే తత్వాన్ని కొనసాగిస్తున్నారని ప్రశంసించారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లను ప్రలోభాలకు గురిచేసే ప్రయత్నాలు చేస్తుందని ముందుగానే హెచ్చరించిన కేటీఆర్, పార్టీ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మరోసారి కేసీఆర్ నాయకత్వంలో గులాబీ జెండా ఎగరడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## పేదరికం నుండి వచ్చిన వారు..

విద్యను కొనుక్కోవాల్సి వస్తుందా అని నేను విద్యార్థిగా ఉన్నప్పుడు భావించేవాళ్లం. క్యాపిటేషన్ ఫీ పెడితేనే దానికి వ్యతిరేకంగా కొట్లాడినం. కానీ ఇప్పుడు విద్య అంటేనే ప్రైవేట్ స్కూల్స్.. ప్రభుత్వ స్కూల్స్ ఉన్నాయి అక్కడ కూడా మంచి విద్య అందిస్తారనే భావన లేకుండా పోయింది. కానీ ప్రభుత్వ స్కూల్స్‌లో క్వాలిటీ టీచర్లు ఉంటారని మర్చిపోవద్దు. నిజమైన అవసరం ఉన్నవారికి విద్య అందిస్తుంది ప్రభుత్వ పాఠశాలలే. ఇక్కడ చదువుకున్న వారు గుర్తుపెట్టుకుంటారు. నా 25 ఏళ్ల రాజకీయాలలో.. సమస్యల పరిష్కారం కోసం అధికారుల దగ్గిరికి వెళితే.. కాన్వెంట్ స్కూల్ లో ఇంగ్లీష్ మీడియం చదువుకున్న వారు ఐఏఎస్ అయితే రూల్స్ చెప్తూ ఉండేవారు. ప్రజల దుఃఖం బాధ తెలియని వారు మానవతాకోణం జోడించరని అన్నారు. అదే పేదరికం నుండి వచ్చిన వారు అవన్నీ మాట్లాడరు.. పని చేసి పెడతారు. ఫ్లాట్ మీద చాయ్ అమ్ముకున్న బిడ్డ దేశ ప్రధాని కాగలిగిన గొప్ప ప్రజాస్వామిక దేశం భారత దేశం. అయన ప్రధాని అయ్యాక 12 ఏళ్లలో ఒక్కనాడు కూడా భారతజాతి తల దించుకోకుండా గల్లా ఎగురవేసేల పాలన చేస్తున్నారు. ఒకప్పుడు ఇతరదేశాల మీద ఆధారపడ్డ భారత్ ఇప్పుడు స్వయంప్రతిపత్తి సాధించింది. ఇప్పుడు బుల్లెట్ ట్రైన్స్ గురుంచి ఆలోచన చేస్తున్నాం. అభివృద్ధి చెందిన దేశాలతో పోటీ పడుతున్నాం. ఇది మోడీ వల్లనే సాధ్యం అయ్యింది. సెషల్ వెల్ఫేర్ హాస్టల్ లో అన్నం తిన్నప్పుడు అనుభవించిన బాధ గుర్తుంది కాబట్టే నేను ఆర్థిక మంత్రి అయ్యాక.. ఎంత తింటే అంత సన్నబియ్యం అన్నం పెట్టమని జీఓ ఇచ్చాను. అందుకే రాజకీయలోకి కూడా బాధలు అనుభవించిన వారు రావాలి. అప్పుడే ప్రజల బాధలు తీరుస్తారు. ఎన్నికల్లో డబ్బులు పంచే విష సంస్కృతి పెరిగింది, ఇది విరగాలి. పేదరికం శాపం కాకూడదు, మట్టిలో మాణిక్యంలా ఎదగాలి. సమాజంను మార్చే శక్తిగా ఎదగాలని అన్నారు. అంగన్ వాడీ టీచర్లు ఎంపీ ఈటలను కలసి వారి సమస్యలపై వినతి పత్రం అందించారు. ఇదే స్కూల్లో చదువుకున్న రాజిరెడ్డి మున్సిపల్ చైర్మన్, ఎమ్మెల్యే కూడా అయ్యారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి, తాజా మాజీ కార్పొరేటర్లు దేవేందర్ రెడ్డి, ప్రభుదాసు, టెక్నిప్ FMC కంపెనీ ఎండీ అర్జున్, డైరెక్టర్ విక్రమ్, ప్రాజెక్ట్ ఇంచార్జ్ సుజాత, స్కూల్ హెడ్ మాస్టర్ శ్రీలత, ప్రైమరీ స్కూల్ ప్రిన్సిపాల్ పద్మారావు తదితరులు పాల్గొన్నారు.




భారత ప్రధాని నరేంద్రమోదీ రెండు రోజుల పర్యటన కోసం ఇజ్రాయెల్ వెళ్లారు. ఈ పర్యటన భారత్‌కు అతి కీలకమైనదిగా విశ్లేషకులు పేర్కొంటున్నారు. భారత్-ఇజ్రాయెల్ సంబంధాలు కేవలం ఆధునిక ఒప్పందాలకు మాత్రమే పరిమితం కాదు.. దశాబ్దాలుగా రహస్య సహకారంతో ముడిపడి ఉన్నాయి. ఈ దౌత్య బంధం రక్షణ, సాంకేతికతల్లో కీలక పాత్ర పోషిస్తోంది.దౌత్య సంబంధాలు లేనప్పటికీ ఇజ్రాయెల్ 1971లో భారత్‌కు ఆయుధాలు, శిక్షణ అందించి అమెరికా ఒత్తిళ్లను ఎదిరించింది. ఈ రహస్య చర్య భారత విజయానికి ముఖ్య కారణమైంది. ఇది రెండు దేశాల మధ్య విశ్వాసానికి మొదటి గుర్తింపు. ఇక 1980లో పాకిస్తాన్ అణు కార్యక్రమాన్ని ఆపేందుకు ఇజ్రాయెల్ ధ్వంసా అధికారం సిఫార్సు చేసింది. ఈ ప్రతిపాదన భారత భద్రతా ఆందోళనలను పరిష్కరించే స్ఫూర్తిని చూపింది. ఈ సందర్భంగా ఇరు దేశాల మధ్య జరిగిన చర్చలు రెండు దేశాలను వ్యూహాత్మకంగా దగ్గర చేశాయి. ఇరు దేశాల బంధాన్ని బలోపేతం చేశాయి.ఇక ఇటీవల ఆపరేషన్ సిందూర్‌కు ఇజ్రాయెల్ పూర్తి మద్దతు ఇచ్చింది. పాకిస్తాన్‌కు టర్కీ డ్రోన్లు అందించింది. వాటితో భారత్‌పై పాకిస్తాన దాడికి యత్నించింది. అదే సమయంలో ఇజ్రాయెల్ భారత్ యాంటీ డ్రోన్ టెక్నాలజీ అందించింది. దీంతో భారత సైన్య పాకిస్తాన్ డ్రోన్లను సమర్థవంతంగా తిప్పికొట్టింది. నెతన్యాహు గతంలో ఐక్యరాజ్యసమితిలో వాషింగ్టన్ కంటే ఢిల్లీనే ఎక్కువగా నమ్ముతామని చెప్పారు. రక్షణ, వ్యవసాయం, అఐ రంగాల్లో సహకారం ఇప్పుడు అభివృద్ధి చెందుతోంది.ఈ చరిత్రాత్మక సంఘటనలు రెండు దేశాల సంబంధాన్ని విశ్వాసంతో బలపరుస్తున్నాయి. భవిష్యత్తులో సైబర్ భద్రత, డ్రోన్ సాంకేతికతల్లో మరిన్ని భాగస్వామ్యాలు ఆశిస్తున్నాయి. ఇది భారత్ మధ్యప్రాచ్య వ్యూహంలో కీలకమవుతుంది. ఇజ్రాయెల్ ప్రధాని బెంజిమెన్ నెతన్యాహు భారతీయ సంప్రదాయ దుస్తులు ధరించి కలిశారు. ఇది ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఇక ఎయిర్‌పోర్టులో నెతన్యాహు భార్య కాషాయ రంగు దుస్తులు ధరించి వచ్చింది. ఇలాంటి నేపథ్యంలో మోదీ పర్యటనపై ఒకవైపు సానుకూల విశ్లేషణలు వస్తుండగా కొందరు ఈ పర్యటనతో భారత్‌కన్నా ఎక్కువగా నెతన్యాహుకే లబ్ధి కలుగుతుందని అభిప్రాయపడుతున్నారు. మోదీ పర్యటన వెనుక రాజకీయ లక్ష్యాలు ఉన్నట్లు పేర్కొంటున్నారు.గతంలో భారత్ - ఇజ్రాయెల్ మధ్య సంత్సంబంధాలు ఉండేవి కావు. పాలస్తీనాపై వ్యతిరేకత కారణంగా భారత్ ఇజ్రాయెల్‌ను దూరంగా ఉంచింది. అయితే పీవీ నర్సింహారావు పాలనలో దౌత్య సంబంధాలు ఏర్పడ్డాయి. బీజేపీ, సంఘ్ పరివార్ మొదటి నుంచి ఇజ్రాయెల్ అనుకూలంగా ఉనానయి. ఇజ్రాయెల్ ముస్లిం దేశాలకు వ్యతిరేకంగా యుద్ధాలు చేస్తుంది. అందుకే బీజేపీ, సంఘ్ ఇష్టపడతాయి.మోదీ అధికారంలోకి వచ్చిన తర్వాత రక్షణ, సాంకేతికతల్లో భారత్-ఇజ్రాయెల్ బంధం బలపడింది. తాజా పర్యటనలో ఇజ్రాయెల్ పార్లమెంట్ (క్నెసెట్)లో ప్రసంగం చారిత్రకం. అయితే, విపక్షం ప్రభుత్వ వ్యతిరేకతతో బహిష్కరణ ప్రకటించింది.నెతన్యాహు బలహీన స్థితిలో ఉన్నారు.

ఎన్నికలు జరిగితే ఓటమి అవకాశం ఎక్కువ. అవినీతి ఆరోపణలు, జుడీషియల్ సంస్కరణలపై ప్రతిపక్షుల వ్యతిరేకత, హమాస్ దాడి ముందు పదవి కోల్పోయే పరిస్థితి. ప్రపంచవ్యాప్తంగా వందకు పైగా దేశాలు వ్యతిరేకులు, సౌత్ ఆఫ్రికా అంతర్జాతీయ క్రిమినల్ కోర్టు నుంచి అరెస్ట్ వారెంట్ కోరిందినెతన్యాహు మోదీ ఆహ్వానంతో తన ఇమేజ్‌ను మెరుగుపరచుకోవాలని భావించారు. భారత్ ప్రధాని సందర్శన ఆయనకు దేశీయ, అంతర్జాతీయ గౌరవాన్ని పెంచుతుంది. ఈ ప్రాంతంలో చర్చలు - శాంతియుత పరిష్కారాలకు భారతదేశం నిరంతర మద్దతు తెలుపుతుందని, ఉద్రిక్తతలను తగ్గించడానికి చేస్తున్న ప్రయత్నాలను ప్రధాన మంత్రి మోదీ వెల్లడించారు. శాంతికి మార్గంగా గాజా శాంతి ప్రణాళికను ఆయన ప్రత్యేకంగా స్వాగతించారు. స్థిరత్వాన్ని పునరుద్ధరించడానికి భారత్ పూర్తిగా మద్దతు ఇస్తుందని, మానవాళి ఎప్పుడూ సంఘర్షణ బాధితురాలిగా మారకూడదని పేర్కొన్నారు. ఉమ్మడి మీడియా సమావేశంలో, ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి బెంజమిన్ నెతన్యాహు ప్రధాన మంత్రి మోదీ పర్యటనను అద్భుతమైనదిగా, అసాధారణంగా అభివర్ణించారు. తక్కువ వ్యవధి ఉన్నప్పటికీ, ఇది చాలా హృదయాన్ని కదిలించేదన్నారు.అంతకుముందు రోజు పార్లమెంటులో ప్రధాని మోదీ ప్రసంగం భావోద్వేగ ప్రభావాన్ని ఆయన ప్రశంసించారు. అది ఇజ్రాయెల్‌లోని ప్రతి ఒక్కరి కళ్ళలో కన్నీళ్లు తెప్పించలేదని అన్నారు.

కృతజ్ఞతను వ్యక్తం చేస్తూ, నెతన్యాహు ఇజ్రాయెల్ భారతదేశం అచంచలమైన స్నేహానికి ఎంతో రుణపడి ఉందని అన్నారు. రెండు దేశాల మధ్య వ్యక్తిగత సంబంధాలను ప్రతిబింబిస్తూ, వారి వివాహానికి ముందు టెల్ అవీవ్‌లోని ఒక భారతీయ రెస్టారెంట్‌లో తన భార్య సారాతో అద్భుతమైన భోజనాన్ని ఆస్వాదించడం గురించి వ్యక్తిగత కథను పంచుకున్నారు.రెండు దేశాల మధ్య ప్రతిభావంతులు, ఆలోచనలు, భావాలు సమావేశమయ్యే అవకాశాలను ఇజ్రాయెల్ నాయకుడు నెతన్యాహు ప్రస్తావించారు. ఈ సంబంధం కొనసాగుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. భారతదేశంలో త్వరలో ప్రభుత్వానికి మధ్య ప్రభుత్వానికి సమావేశం నిర్వహించే ప్రణాళికలను ఆయన ప్రకటించారు. మరిన్ని చర్చలకు ప్రముఖ మంత్రులను ఆహ్వానించే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.అయితే, ఇరాన్‌పై అమెరికా దాడి సందర్భంలో ఇజ్రాయెల్ మద్దతు, గల్ఫ్ దేశాల ఒత్తిళ్లు భారత్‌ను కష్ట పరిస్థితిలో ఉంచవచ్చు.మోదీ పర్యటన భారత్ మధ్యప్రాచ్య వ్యూహాన్ని ప్రభావితం చేస్తుంది. ఇరాన్ వ్యతిరేక చర్యలకు మద్దతుగా కనిపించడం దీర్ఘకాలంలో దక్షిణ ఆసియా సంబంధాలను దెబ్బతీస్తుంది. రెండు దేశాల సహకారం లాభదాయకమైనా, భౌగోళిక రాజకీయాలు జాగ్రత్తలు పాటించాలి.

## ముగిసిన రెండు రోజుల పర్యటన

వ్యక్తిగతంగా వీడ్కోలు పలికేందుకు బెన్ గురియన్ విమానాశ్రయానికి వచ్చిన ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు, ఆయన సతీమణి సారా నెతన్యాహు వ్యక్తిగత కృతజ్ఞతలు తెలిపారు. "ఇజ్రాయెల్, మీ ఆప్యాయతకు ధన్యవాదాలు. ప్రధాన మంత్రి నెతన్యాహు, సారా నెతన్యాహు స్వయంగా విమానాశ్రయానికి వచ్చి నాకు వీడ్కోలు పలకడం చాలా హృదయ విదారకమైన అనుభవం. రాబోయే సంవత్సరాల్లో భారతదేశంఇజ్రాయెల్ భాగస్వామ్యం కొత్త శిఖరాలకు చేరుకుంటుందని విశ్వసిస్తున్నాను" అని ఆయన అన్నారు. ఈ మేరకు ప్రధాని మోదీ సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు.

ఈ భావోద్వేగ వీడ్కోలుతో ప్రధానమంత్రి మోదీ రెండు రోజుల చారిత్రాత్మక పర్యటన ముగిసింది. తొమ్మిది సంవత్సరాలలో ఆయన తొలిసారి, ఈ పర్యటనలో భారతదేశం - ఇజ్రాయెల్ ద్వైపాక్షిక సంబంధాలను ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్య స్థాయికి పెంచుకున్నాయి. ఈ పర్యటన సందర్భంగా, ఆవిష్కరణ, సాంస్కృతిక మార్పిడితో సహా వివిధ రంగాలలో 27 అవగాహన ఒప్పందాలపై సంతకాలు చేశారు. భారతదేశం - ఇజ్రాయెల్ త్వరలో పరస్పర ప్రయోజనకరమైన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని (FTA) ఖరారు చేస్తాయని ప్రధానమంత్రి మోదీ ప్రకటించారు. హైటెక్, ఆవిష్కరణ రంగాలలో సహకారాన్ని మరింతగా పెంచుకోవడానికి కీ, ఎమర్జింగ్ టెక్నాలజీ భాగస్వామ్యాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు.

తన ప్రసంగంలో, ప్రధానమంత్రి మోదీ ఉగ్రవాదానికి వ్యతిరేకంగా తమ ఉమ్మడి సంకల్పాన్ని పునరుద్ఘాటించారు. ప్రపంచంలో ఉగ్రవాదానికి చోటు లేదని భారతదేశం - ఇజ్రాయెల్ స్పష్టంగా ఉన్నాయని నిస్సందేహంగా పేర్కొన్నారు. ఏ రూపంలోనైనా ఉగ్రవాదాన్ని సహించలేము. ఉగ్రవాదం, దాని మద్దతుదారులకు వ్యతిరేకంగా రెండు దేశాలు భుజం భుజం కలిపి నిలబడతాయని ఆయన ధృవీకరించారు. పశ్చిమాసియాలో శాంతి, స్థిరత్వం భారతదేశ భద్రతతో నేరుగా ముడిపడి ఉన్నాయని పేర్కొన్నారు. ఈ ప్రాంతంలో చర్చలు - శాంతియుత పరిష్కారాలకు భారతదేశం నిరంతర మద్దతు తెలుపుతుందని, ఉద్రిక్తతలను తగ్గించడానికి చేస్తున్న ప్రయత్నాలను ప్రధాన మంత్రి మోదీ వెల్లడించారు. శాంతికి మార్గంగా గాజా శాంతి ప్రణాళికను ఆయన ప్రత్యేకంగా స్వాగతించారు.

స్థిరత్వాన్ని పునరుద్ధరించడానికి భారత్ పూర్తిగా మద్దతు ఇస్తుందని, మానవాళి ఎప్పుడూ సంఘర్షణ బాధితురాలిగా మారకూడదని పేర్కొన్నారు. ఉమ్మడి మీడియా సమావేశంలో, ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి బెంజమిన్ నెతన్యాహు ప్రధాన మంత్రి మోదీ పర్యటనను అద్భుతమైనదిగా, అసాధారణంగా అభివర్ణించారు. తక్కువ వ్యవధి ఉన్నప్పటికీ, ఇది చాలా హృదయాన్ని కదిలించేదన్నారు. అంతకుముందు రోజు పార్లమెంటులో ప్రధాని మోదీ ప్రసంగం భావోద్వేగ ప్రభావాన్ని ఆయన ప్రశంసించారు. అది ఇజ్రాయెల్‌లోని ప్రతి ఒక్కరి కళ్ళలో కన్నీళ్లు తెప్పించలేదని అన్నారు.

కృతజ్ఞతను వ్యక్తం చేస్తూ, నెతన్యాహు ఇజ్రాయెల్ భారతదేశం అచంచలమైన స్నేహానికి ఎంతో రుణపడి ఉందని అన్నారు. రెండు దేశాల మధ్య వ్యక్తిగత సంబంధాలను ప్రతిబింబిస్తూ, వారి వివాహానికి ముందు టెల్ అవీవ్‌లోని ఒక భారతీయ రెస్టారెంట్‌లో తన భార్య సారాతో అద్భుతమైన భోజనాన్ని ఆస్వాదించడం గురించి వ్యక్తిగత కథను పంచుకున్నారు. రెండు దేశాల మధ్య ప్రతిభావంతులు, ఆలోచనలు, భావాలు సమావేశమయ్యే అవకాశాలను ఇజ్రాయెల్ నాయకుడు నెతన్యాహు ప్రస్తావించారు. ఈ సంబంధం కొనసాగుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. భారతదేశంలో త్వరలో ప్రభుత్వానికి మధ్య ప్రభుత్వానికి (G2G) సమావేశం నిర్వహించే ప్రణాళికలను ఆయన ప్రకటించారు. మరిన్ని చర్చలకు ప్రముఖ మంత్రులను ఆహ్వానించే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

## మార్చ్ 3 న చంద్ర గ్రహణం

**నిత్య భోజన ప్రత్యాబ్దికాది నిర్ణయము..**

ఇత్యాది శాస్త్రవాక్యములను బట్టి సమర్థులు ఈరోజు పగలు ఏ రకమైన ఆహారాదులు తీసుకొనకూడదు. శుద్ధ మోక్షానన్తరము (రా 06:47 తరువాత) నిత్యభోజన, ప్రత్యాబ్దికములను ఈ రాత్రియే యథాప్రకారము జరుపుకొనవలెను. అశక్తులు (పిల్లలు, రోగగ్రస్థులు, గర్భిణులు, వృద్ధులు) ఈనాడు పగలు గం.11:00 లోపు భుజింప వచ్చును. ఈనాటి రాత్రికాలమున శ్రాద్ధాచరణము విశేష ధర్మ శాస్త్రమును బట్టి నిర్ణయము. అయితే విధవాకర్తృకశ్రాద్ధ మగుచో ఈ రోజు (పగలు రాత్రి) ఉపవసించి మరునాడే జరుపవలసియుండును. అట్లే ఈనాడు జరుపవలసిన విశేష పూజాదులన్నియు గ్రహణానంతరమే జరుపకొనవలయును. గ్రహణ గోచారము : ఈ గ్రహణమును పూర్వఫల్గుని నక్షత్రము వారును, పూర్వాషాఢ నక్షత్రము వారును, భరణి నక్షత్రము వారును, అధమ ఫలము నిచ్చు రాశుల వారును అసలు చూడరాదు.

శుభ ఫలము : మిథున, తుల, వృశ్చిక, మీన రాశులవారలకు

మధ్యమఫలము : మేష, కర్కాటక, ధనుః, కుంభ రాశులవారలకు

అధమ ఫలము : వృషభ, సింహ, కన్య, మకర రాశులవారలకు.

కొన్ని ముఖ్యమైన సూచనలు:

సూర్యగ్రహణము సంభవించే ఝాము (యామము) నకు పూర్వపు నాలుగు ఝాములు (సుమారు 12 గంటలు) ముందుగా ఎటువంటి ఆహారము తినరాదు. చంద్రగ్రహణమునకు పూర్వపు మూడు ఝాములు (సుమారు 9 గంటలు) ముందుగా తినరాదు. 7 సం॥ వయస్సు లోపు పిల్లలకు, వృద్ధులకు ఈ నియమము లేదు. ఈవిధముగా పూర్తిగా నిరాహారముగా ఉండలేని వాళ్ళు పాలు, పండ్లు వంటి లఘువైన ఆహారమును స్వీకరించవచ్చును. గ్రహణము సంభవించు ఝామునకు ముందు ఝాములో (సుమారు 3 గంటలు) అది కూడా స్వీకరించుట ఉత్తమం కాదు.నీళ్ళు, పక్వముకాని పదార్థములు వీటి శుద్ధి కొరకు వాటిపై దర్భలు వేసియుంచుట అనాదిగా ఉన్న శిష్ట సంప్రదాయం. (కొన్ని ప్రాంతములో ఇంటి గర్భము (ప్రధాన హాలు) లో ముగ్గు వేసి దర్భలనుంచుట ద్వారా ఇంటి మొత్తమునకు శుద్ధి అగునను శిష్టాచారముగా కూడా గలదు). అలా ఉంచిన పదార్థాలను గ్రహణానంతరం వాడుకోవచ్చును. కాని గ్రహణ సమయానికి పూర్వమే వండిన పదార్థములు పనికిరావు.

## ముగిసిన అయేషా మీరా అంత్యక్రియలు

అవి అందుకున్నప్పుడు ఆ తల్లిదండ్రుల కన్నీళ్లు.. ఈ దేశం మొత్తాన్ని దోషులుగా నిలబెట్టాయ్.. ఇప్పుడు ఆమె చావు వెనుక కారకులతో పాటు ఆమె అవశేషాలు సైతం సమాధి చేయబడ్డాయ్.. ఇంత పెద్ద వ్యవస్థలు ఉండి.. ఒక్క ఆడబిడ్డకు న్యాయం చేయలేకపోయాం.. సిగ్గుగా ఉంది.. మమ్మల్ని క్షమిస్తావా ఆయేషా_ _ _ ?అయేషా మీరా అంత్య క్రియలు నిర్వహించారు.విజయవాడ, తెనాలి అంతటా ఉద్విగ్న వాతావరణం నెలకొంది. ఈ కేసులో తమకు న్యాయం జరగలేదని ఆమె తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు.దాదాపు 20 ఏళ్ల క్రితం 27 డిసెంబర్ 2007న దారుణ హత్య కు గురైన 17ఏళ్ల B ఫార్మశీ విద్యార్థిని అయేషా మీరా అంత్యక్రియలు జరిగాయి.. కోర్టు ఆదేశాల మేరకు ఆమె ఆస్థికలను, శరీరభాగాలను ఆమె తల్లి తండ్రులకు అప్పగించారు అధికారులు. తరువాత ఆమె స్వస్థలం తెనాలి లో వాటికి తమ సంప్రదాయపద్ధతుల్లో అంతిమ సంస్కారం జరిపారు. అయేషా తల్లి తండ్రులు. నిందితులు ఎవరో ఇప్పటికీ తెలియని ఈ కేసు లో ప్రజా సంఘాలు, లాయర్లు అయేషా మీరాకు సంఘీభావం గా ఈరోజు ర్యాలీ లకు పిలుపునిచ్చారు. విజయవాడ కోర్టు నుండి నగరం లోని డా.అంబెడ్కర్ భారీ విగ్రహం వరకూ ర్యాలీ నిర్వహించాలని లాయర్లు పిలుపు ఇచ్చారు. ఆ తరువాత అయేషా తల్లితండ్రుల వెంటే తెనాలి వరకూ వెళ్ళడానికి 'ఛలో తెనాలి ' కార్యక్రమం జరపాలని నిర్ణయించారు. అయితే దీనిపై పోలీసులు అలెర్ట్ గా ఉన్నారు. ఇటు విజయవాడ, అటు తెనాలి లో పూర్తిగా అప్రమత్తం గా ఉండడమే కాకుండా ప్రజలకు పలు సూచనలు చేశారు. దానితో ఆ రెండు చోట్లా ఒక విధమైన ఉద్వేగ పూరిత వాతావరణం నెలకొని ఉంది. పూర్తిగా సంచలనం సృష్టించిన ఈ కేసు రెండు తెలుగు రాష్ట్రాలోని ప్రజలకూ బాగా సువరిచితం కావడం తో తెలుగు ప్రజలు కూడా పరిణామాలను గమనిస్తూ ఉన్నారు.

విజయవాడ శివార్ల లోని ఒక హాస్టల్ లో ఉంటూ ఫార్మశీ విద్యార్థిని 2007 డిసెంబర్ 27 న బాత్ రూమ్ లో హత్యకు గురై కనపడింది. అక్కడే ఒక లేఖ లో ఆమెను తాను ప్రేమించాననీ ఒప్పుకోక పోవడం తో హత్య చేసినట్టు ఒక లేఖ కనపడింది. పోలీసుల దర్యాప్తు లో సత్యం బాబు అనే వ్యక్తి దొరికాడు. అయితే అతను దొంగతనానికి వచ్చాడని హత్య మరెవరో చేసారని వాదన జరిగింది. మొదట్లో సత్యం బాబు ను దోషిగా ప్రకటించిన విజయవాడ ఉమెన్స్ స్పషల్ సెషన్స్ కోర్టు హత్యకు గానూ 14 ఏళ్ళు, అత్యాచారం కు గానూ మరో పదేళ్లు కఠిన కారాగార శిక్ష విధిస్తూనే రెండూ ఒకేసారి అమలు చేయకూడదని తీర్పు ఇచ్చింది. అయితే హ్యూమన్ రైట్స్ సంఘాలు, సత్యం బాబు బంధువులు సత్యం బాబు ను కావాలని ఇరికిస్తున్నారు అంటూ న్యాయ పోరాటం మొదలు పెట్టడంతో 8ఏళ్ల తర్వాత 2017లో హైదరాబాద్ హై కోర్టు సత్యం బాబు జైలు శిక్షలను కొట్టేసింది.విచిత్రం గా అయేషా మీరా తల్లి తండ్రులు సైతం సత్యం బాబు తమ కుమార్తె ను హత్య చేయలేదని వాదించారు.కోర్టు సత్యం బాబును విడుదల చేయడమే కాకుండా అతనికి లక్ష రూపాయల నష్టపరిహారం ఇప్పించింది.

అలాగే దర్యాప్తు లో భాద్యత లేకుండా ప్రవర్తించారు అంటూ పోలీసులకు చీవాట్లు పెట్టింది.29 నవంబర్ 2018లో ఏపీ హై కోర్టు ఈ కేసును సిబిఐ అప్పగించింది.మళ్ళీ మొదటి నుండీ జరిగిన దర్యాప్తులో అయేషా మీరా అత్యాచారం, మరియు హత్య కు గురైంది అనీ ఆమె శరీరం పై పదునైన ఆయుధం తో పోట్లు, పంటి గుర్తులు ఉన్నట్టు క్రొత్తగా నియమించిన SIT టీమ్ గుర్తించింది. ఈ కేసులో కొంతకాలం జైల్లో ఉన్న సత్యం బాబు సహా ఈ కేసులో మొదటి నుండీ ఆరోపణలు ఎదుర్కొంటున్న ఒక రాజకీయ కుటుంబ వారసుడి నీ SIT టీమ్ ప్రశ్నించింది.

ఈలోపు దహన సంస్కారాలు చెయ్యడానికి తమ కుమార్తె అవశేషాలు తమకు అప్పగించాలని అయేషా తల్లితండ్రులు శంషాద్ బేగం, ఇక్బాల్ బాషా కోర్టు ను కోరడం తో వారికి అయేషా అవశేషాలు ఈరోజు (27 ఫిబ్రవరి 2026) అప్పగించాలని కోర్టు అధికారులను ఆదేశించింది.

# చిన్నారులను అడ్డం పెట్టుకుని రాజకీయాలు చేయడం ఏంటి?

- చట్టం తప్పు చేసిన ఎంతటి వారినైనా వదిలిపెట్టదు!
- కుమ్మెరలో చిన్నారిని చంపడం అవాస్తవం..
- ఓటమి జీర్ణించుకోలేక రాజకీయ నాయకుల కుట్రలు..
- ఎంపీ మల్లురవి తో కలిసి కుమ్మెర గ్రామాన్ని సందర్శించిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**జయభేరి, షాద్ నగర్, ఫిబ్రవరి 27 :**

చిన్నారులను అడ్డం పెట్టుకొని అడ్డదిడ్డమైన రాజకీయాలు చేయడం సమాజానికి ఏం ఉపయోగకరమనీ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. చట్టం ఎవరికి చుట్టం కాదని ఎవరు తప్పు చేసినా చట్టం నుంచి తప్పించుకోలేరని ఎమ్మెల్యే శంకర్ స్పష్టం చేశారు. కుమ్మెర గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశం ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ.... మర్రి జనార్ధన్ రెడ్డి రాజకీయంగా పూర్తిగా దిగజారారు చివరికి కాంగ్రెస్ ను అప్రతిష్ట పాలు చేసేందుకు చిన్నారి సహజ మరణాన్ని కూడా రాజకీయంగా వాడుకునే ప్రయత్నం చేశారు.గ్రామస్తుల మధ్య నిలబడిమాట్లాడుతున్నాం.. ఇక్కడ కాంగ్రెస్ నాయకుల తప్పులేదు!ఇదంతా కేవలం ప్రతిపక్షాల కుట్ర అని షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వం రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ మండిపడ్డారు.నాగర్ కర్నూల్ మండల పరిధిలోని కుమ్మెర గ్రామంలో ఇటీవల గణేష్ అనే వ్యక్తికి సంబంధించిన చిన్నారి పాపను కాంగ్రెస్ సర్పంచ్, నాయకులు పోట్టన పెట్టుకున్నారని, కాలితో ఈడ్చి తన్నడం వల్లనే మరణించిందని ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ ఇతర నాయకులు శుక్రవారం కుమ్మెర గ్రామాన్ని పెద్ద ఎత్తున కలిసి సందర్శించారు.

ఈ సందర్భంగా గ్రామస్తులతో మాట్లాడి సంఘటనకు సంబంధించిన వివరాలు తెలుసుకున్నారు. గొడవ జరిగిన మాట వాస్తవమే కానీ.. చిన్నారిని చంపారు అనేది అవాస్తవం అని గ్రామస్తులు వివరించారు. కాంగ్రెస్ పార్టీని బద్నాం చేసేందుకు బిఆర్ఎస్ నాయకులు పూనుకుంటే, వాళ్లకు భజన చేస్తూ కొంతమంది కుల సంఘాల నాయకులు రంగంలోకి దిగి అవాకులు చవాకులు పేలుతున్నారని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆరోపించారు. గ్రామంలో ప్రజలతో ఆయన మాట్లాడుతూ ఈ సంఘటనపై పోలీసులు వెంటనే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ఓ కుల సంఘపు నాయకుడు శాసిస్తున్నాడని, కేసు గురించి ఏమాత్రం అవగాహన లేకుండా ఇలా మాట్లాడడం, డి.ఎస్.పి, సీఐ, ఎస్ఐలను దూషించడం సరికాదని అన్నారు. చిన్నారి మరణం బాధాకరమైనప్పటికీ అది ఇతర కారణాలవల్ల వచ్చిన మరణమే తప్ప కాంగ్రెస్ నాయకులు ఎవరు ఆ పాపను తన్నలేదని పేర్కొన్నారు. ఈ ఆరోపణలు చేసిన గణేష్ గురించి కూడా ఇక్కడ రకరకాలుగా చెప్తున్నారని అన్నారు. అవాస్తవాలు ప్రచారం చేసి నాయకులను టార్గెట్ చేయడం, పవిత్రమైన మల్లన్న జాతరలో ఇలాంటి అబద్ధాలు ప్రచారం చేయడం బాధించిందని ఎమ్మెల్యే శంకర్ పేర్కొన్నారు.

# చక్రతీర్థంలో పునీతులైన భక్తజనం

- శ్రీ విష్ణు పుష్కరిణిలో శ్రీ లక్ష్మీ నృసింహులతో కలిసి భక్తుల స్నానాలు

**జయభేరి, యాదగిరిగుట్ట :**



శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలలో పాల్గొనేందుకు యాదగిరి క్షేత్రానికి విచ్చేసిన ముక్కోటి దేవతల సాక్షిగా వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. శుక్రవారం ఉదయం కొండపైన శ్రీ లక్ష్మీ నరసింహస్వామి నూతన దంపతులతో కలిసి విష్ణుపుష్కరిణిలో భక్తులు స్నాన మాచరించి పునీతులం అయ్యామన్న ఆధ్యాత్మిక అనుభూతిని పొందారు.

**నవ దంపతులకు మంగళ స్నానాలు**

నవ దంపతులైన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వార్లకు ఆలయ అర్చకులు మంగళస్థానాలను ఆచరింపజేశారు. శ్రీ స్వామి,శ్రీ అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించి... వివిధ పుష్పమాలికలతో శోభాయమానంగా తయారు చేసి విష్ణు పుష్కరిణి వద్దకు ఊరేగింపుగా తీసుకు వచ్చారు. మంగళ వాయిద్యాలు, భాజా భజంత్రీలు, ఆనంద పరవశులయిన యువకుల నృత్యాలతో ఊరేగింపు మారు మార్మోగింది. విష్ణు పుష్కరణ వద్ద విశ్వక్సేన పూజ నిర్వహించిన అనంతరం శ్రీ చక్ర పెరుమాళ్లను ఆలయ ప్రధాన అర్చకులు కాండూరి వెంకటాచార్యులు తన తలపై ఉంచుకొని విష్ణుపుష్కరిణిలో గంగపూజను నిర్వహించారు. అనంతరం ద్విచక్ర పెరమాలతో ఆలయ అర్చకులు అధికారులు స్థానిక యువకులు మహిళలు వృద్ధులు అందరు శ్రీ చక్ర స్నానాన్ని విష్ణు పుష్కరణలో మహా వైభవంగా స్థానమాచరించారు అంతకుముందు విష్ణు పుష్కరిణి స్వామివారి తిరుణామాలు శంఖ చక్రాలతో అందంగా తీర్చిదిద్దారు.



# గ్రామ అభివృద్ధిలో సర్పంచులదే కీలక పాత్ర

- ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ కుమార్ రెడ్డి
- సర్పంచుల శిక్షణ కేంద్రంలో పాల్గొని తన అనుభవాలను పంచుకున్న ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి

**జయభేరి, షాద్ నగర్, ఫిబ్రవరి 27 :**



గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధిలో సర్పంచుల పాత్ర కీలకమైనది అని ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా ముచ్చంతల్ స్వర్ణ భారతిట్రస్ట్ లో షాద్ నగర్ నియోజకవర్గంలోని సర్పంచులకు ఏర్పాటు చేసిన శిక్షణ తరగతులకు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి హాజరై నూతనంగా ఎన్నికైన సర్పంచులతో తన అనుభవాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ... స్థానిక వనరుల సమర్థ వినియోగం,పారిశుద్ధ్యం మరియు మౌలిక వసతుల ఏర్పాటులో ముందుండి ప్రజలను మెప్పించి మరింత ఉన్నత పదవులకు చేరుకోవాలని అన్నారు. ప్రజల అభివృద్ధి కోసం ప్రజా సంక్షేమం కోసం ఇచ్చిన హామీలను సకాలంలో నెరవేర్చి మంచి పేరు ప్రతిష్టలు పొంది తమ గ్రామాలను రెట్టింపు అభివృద్ధి దిశగా కీర్తి దిద్దుకోవడానికి నిరంతరం కష్టపడి పనిచేయాలని అన్నారు. ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని గొప్ప అవకాశాన్ని మంచి పరిపాలన అందించి ప్రజల చేత పూల వర్షాలు కురిపించుకోవాలని అన్నారు. మంచి కోసం మార్పు కోసం పనిచేసే శక్తివంతమైన నాయకులుగా అందరూ ఎదగాలని దానికి ప్రధానమైన ఒకే ఒక పని ప్రజలతో నిరంతరం ఉంటూ తక్షణ పరిష్కారాలకు కృషిచేయడమే పని పలు సూచనలు చేశారు. ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా స్పష్టంగా పరిశీలించి పంచాయతీ నిర్ణయాలు తీసుకోవాలని అందరితో కలిసి మెలిసి అభివృద్ధికి బాటలు వేయాలని ఆయన పేర్కొన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఉన్నత అధికారులు, పలు మండలాల సర్పంచ్ లు అదే విధంగా నాగులపల్లి గ్రామ సర్పంచ్ నాల్లపురం రాధిక అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# ఏపీలో(PMAYG) 2.0 పథకంలో కొత్త ఇళ్లు మంజూరు

**జయభేరి, పరవాడ:**

ఆంధ్రప్రదేశ్‌లో ప్రధానమంత్రి ఆవాస్ యోజన గ్రామీణ్ (PMAYG) 2.0 పథకం కింద నిరుపేదలకు కొత్త ఇళ్ల మంజూరు ప్రక్రియ ఊపందుకుంది. కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో కేంద్ర సహకారంతో ఈ పథకం అమలు జరుగుతోంది. రాష్ట్రవ్యాప్తంగా 10,96,679 లక్షల దరఖాస్తులు అందినట్లు అధికారిక గణాంకాలు చెబుతున్నాయి. ఈ పథకం ద్వారా అత్యంత పేదలు వితంతువులు, ఎస్సీ/ఎస్టీ/బీసీ వర్గాలు, దివ్యాంగులకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతోంది. స్థలం లేనివారికి 3 సెంట్ల స్థలం కేటాయించి ఇంటి నిర్మాణానికి ఆర్థిక సాయం విడతల వారీగా బ్యాంకు ఖాతాల్లోకి జమ చేస్తారు. ఇప్పటికే క్షేత్రస్థాయి పరిశీలన (ఫీల్డ్ వెరిఫికేషన్) తుది దశలో ఉంది. కేంద్ర ప్రభుత్వం 60,000 దరఖాస్తులను అనర్హతగా తిరస్కరించారు. మిగిలిన దరఖాస్తులు ఈ ఏడాది మార్చి 3 లోపు తుది ఆమోదం పొందనున్నాయి. ఏప్రిల్ నుంచి మంజూరు పత్రాలు (సాంక్షన్ లెటర్స్) పంపిణీ చేస్తారు. జిల్లాల వారీగా దరఖాస్తుల సంఖ్య చూస్తే అల్లూరి సీతారామరాజు జిల్లా అత్యధికంగా 77,353 దరఖాస్తులతో ముందుంది. శ్రీకాకుళం 75,117తో రెండో స్థానంలో ఉండగా, విశాఖపట్నం అతి తక్కువ 7,433 దరఖాస్తులతో చివరి స్థానంలో ఉంది.

పూర్తి జాబితా ఇలా

అల్లూరి సీతారామరాజు: 77,353
శ్రీకాకుళం: 75,117
అన్నమయ్య: 68,508
అనంతపురం: 66,969
శ్రీసత్యసాయి: 63,586
నెల్లూరు: 60,873
ఏలూరు: 54,234
చిత్తూరు: 50,460
అనకాపల్లి: 45,129
పల్నాడు: 45,348
తిరుపతి: 42,813
ప్రకాశం: 41,706
విజయనగరం: 39,559
పార్వతీపురం మన్యం: 31,325
కర్నూలు: 31,015
వైఎస్సార్ కడప: 29,631
కాకినాడ: 28,621
కోనసీమ: 27,667
గుంటూరు: 25,254
తూర్పుగోదావరి: 23,676
ఎన్టీఆర్: 22,126
బాపట్ల: 21,698
పశ్చిమగోదావరి: 16,773
విశాఖపట్నం: 7,433

ఈ గణాంకాలు రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల్లో గృహ లోపాన్ని ప్రతిబింబిస్తున్నాయి. ముఖ్యంగా ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లో అధిక దరఖాస్తులు అందడం ఆ ప్రాంతాల్లో పేదరికం, గృహ సమస్యల తీవ్రతను సూచిస్తోంది. ప్రభుత్వం ఈ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తే లక్షలాది కుటుంబాలు పక్కా ఇళ్లతో జీవితాలు మెరుగుపరచుకునే అవకాశం ఉంది. అయితే వెరిఫికేషన్ ప్రక్రియలో పారదర్శకత కీలకం. లబ్ధిదారులు అధికారిక వెబ్ సైట్ లు లేదా స్థానిక సచివాలయాల ద్వారా తమ స్టేటస్ చెక్ చేసుకోవచ్చు.





# రంజాన్ మాస ప్రార్థనలలో మున్సిపల్ పాలకవర్గం

- ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపిన మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు

**జయభేరి, యాదగిరిగుట్ట, ఫిబ్రవరి 27:**

పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదరులకు యాదగిరి గుట్ట మున్సిపల్ చైర్మన్ గుండ్లపల్లి వాణి భరత్ గౌడ్,వైస్ చైర్మన్ రమ్యరామచందర్, మున్సిపల్ కౌన్సిలర్లు బోడ రాధ సురేష్, బూడిద మధు, కాటబత్తిని స్వప్న ఆంజనేయులు, బిట్టు సరోజ హరీష్, పెలిమెల్లి లావణ్య శ్రీధర్ గౌడ్, పేరబోయిన సత్యనారాయణ యాదవ్, ముఖ్యర్ల మల్లేష్ యాదవ్, బబ్బూరి శ్రీధర్ శుభాకాంక్షలు తెలిపారు. యాదిగిరిపల్లి మసీదులో ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు.

**ఆధ్యాత్మికత శుద్ధి, ప్రార్థనలకు సమయం...**

ఈ మాసంలోనే ఖురాన్ అవతరించిందని విశ్వసిస్తారు. తెల్లవారుజామున సహరి, సూర్యాస్తమయం ఇఫ్తార్ వరకు ఉపవాసంలో ఉంటూ ప్రత్యేక ప్రార్థనలు చేస్తారు. ఐదు పూటలా నమాజ్ చేస్తారు. అల్లాహ్ ను దువా (క్షమాపణ) కోరతారు. మసీదు పెద్దలు, ముస్లిం సోదరులు ఈ ప్రార్థనలకు ముందు యాదగిరిగుట్ట మున్సిపాలిటీ పాలకవర్గానికి స్వాగతం పలికారు. ఘనంగా సన్మానించారు.

# కౌన్సిలర్ రొట్టెల శ్రీనివాస్ కు సన్మానం



**జయభేరి, గజ్వేల్, ఫిబ్రవరి 27 :**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ 4 వ వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థిగా ఇటీవల ఘన విజయం సాధించిన రొట్టెల శ్రీనివాస్ ను శుక్రవారం ప్రజ్ఞాపూర్ లో వారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపిన మర్కుక్ మండలం నరసన్నపేట సర్పంచ్ బాల నరసయ్య ఉపసర్పంచ్ రాంరెడ్డి, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రొట్టెల శ్రీనివాస్ ప్రజా నాయకుడు ప్రజల మనిషి అని పార్టీలకు అతీతంగా అందరితో మమేకమై మంచి పేరు తెచ్చుకున్న రొట్టెల శ్రీనివాస్ రాజకీయంలో రాణించి 4 వ వార్డ్ అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు.

# గ్రామ అభివృద్ధిలో వార్డు సభ్యుల పాత్ర కీలకం



**జయభేరి, తుర్కపల్లి, ఫిబ్రవరి 27 :**

గ్రామ అభివృద్ధిలో వార్డు సభ్యుల పాత్ర కీలకమని ఎంపీడీవో లెంకల గీతారెడ్డి అన్నారు. శుక్రవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఉప సర్పంచ్లు, వార్డు సభ్యులకు ఐదు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఐదు రోజుల శిక్షణ కార్యక్రమంలో 265 మంది వార్డు సభ్యులు పాల్గొన్నట్టు తెలిపారు. శిక్షణ పూర్తయిన వార్డు సభ్యులకు సర్టిఫికెట్లను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ ప్రవీణ్ కుమార్, మాస్టర్ ట్రైనర్స్ సాయికుమార్, అల్తాఫ్, పవన్ కుమార్, గణేష్, పంచాయతీ కార్యదర్శులు, ఉపసర్పంచ్లు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# మినీ షాది ఖానాలు మంజూరు చేయండి

- మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అజాహరుద్దీన్ కోరిన దేవరకద్ర ఎమ్మెల్యే జీఎంఆర్
- సానుకూలంగా స్పందించిన మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి



**జయభేరి, దేవరకద్ర :**

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గంలోని ఆయా మున్సిపాలిటీ, మండల కేంద్రాలలో మినీ షాది ఖానాలు మంజూరు చేయాలని హైదరా బాద్ లోని సెక్రటేరియట్లో మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అజారుద్దీన్ ను శుక్రవారం దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) కోరారు. ఈ సందర్భంగా దేవరకద్ర నియోజకవర్గంలోని కొత్తకోట, దేవరకద్ర, భూత్పూర్ మూడు మున్సిపాలిటీలతో పాటు చిన్నచింతకుంట, అడ్డాకుల, మూసాపేట్ మండల కేంద్రాలలో మినీ షాది ఖానాలు మంజూరు చేయాలని మంత్రిని ఎమ్మెల్యే జిఎంఆర్ కోరారు. దేనికి సంబంధిత మంత్రి సానుకూలంగా స్పందించినట్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు.



# చదువుకునే విద్యార్థులకు సంపూర్ణ సహకారం

- దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్

**జయభేరి, దేవరకద్ర :**

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గంలో చదువుకునే విద్యార్థులకు తమ వంతు పూర్తి సహాయ, సహకారాలు ఉంటాయని దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) అన్నారు. కొత్తకోట మండలం పాలెం గ్రామానికి చెందిన ఖానాపురం అంజన్న కుమారుడు కే. హర్షిత్ బీటెక్ రెండవ సంవత్సరం చదువుతున్నారు. దీంతో ఆ విద్యార్థికి ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి శుక్రవారం లాప్ టాప్ ను అందజేశారు. అలాగే అదే గ్రామానికి చెందిన కావలి వెంకటయ్య అని దివ్యాంగుడికి స్కూటీని కూడా ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాహుల్ విజ్ఞాన్ విద్యాలయంలో ఫినాయిల్ తయారీలో శిక్షణ



**జయభేరి, చర్ల, ఫిబ్రవరి 27 :**

చర్ల మండల కేంద్రం లోని స్థానిక రాహుల్ విజ్ఞాన్ విద్యాలయం లో శుక్రవారం రాహుల్ హై స్కూల్ విద్యార్థులకు కేంద్ర రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (CRPF) 141 బెటాలియన్ వారి సివిక్ యాక్షన్ ప్రోగ్రాం లో భాగంగా కమాండెంట్ రితీష్ కుమార్ ఠాకూర్ ఆదేశాల మేరకు ఇన్స్పెక్టర్ మనీష్ కుమార్ ఆధ్వర్యం లో రాహుల్ విద్యార్థులకు ఫినాయిల్ తయారీ శిక్షణా కార్యక్రమాన్ని కళాభవన్ లో నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమం లోఅతి తక్కువ పెట్టుబడితో ఇంట్లోనే ఫినాయిల్ తయారు చేసే విధానాన్ని నిపుణులు ప్రత్యక్షంగా వివరించారు. వైట్ ఫినాయిల్ తయారీకి కావాల్సిన రసాయనాలను,నాణ్యతను పెంచే పద్ధతులు మరియు మార్కెటింగ్ నైపుణ్యాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం CRPF అధికారులు మాట్లాడుతూ CRPF కేవలం భద్రతకే పరిమితం కాకుండా, ప్రజల సంక్షేమం, ఆర్థికాభివృద్ధి కోసం ఇలాంటి సివిక్ యాక్షన్ ప్రోగ్రామ్‌లను నిరంతరం నిర్వహిస్తుందని తెలిపారు. రాహుల్ విజ్ఞాన్ విద్యాలయం వారు ఈ శిక్షణ కార్యక్రమానికి సహకారం అందించడం పట్ల ప్రిన్సిపాల్ వర్మరాజు కు ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో CRPF అధికారులు,శిక్షకులు శంకర రావు ,రాహుల్ విజ్ఞాన్ విద్యాలయం డైరక్టర్ కొసరాజు హరిచరణ్, ఉపాధ్యాయులు బిట్రగుంట క్రాంతి కుమార్, యస్కే ఉస్మాన్, శెట్టి సునీత, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# మహిళా సంఘం భవన నిర్మాణం



**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ మండలం జిల్లా పల్లి గ్రామంలో మహిళా సంఘం భవన నిర్మాణాన్ని ఉప సర్పంచ్ పోతురాజు ధనరాజ్ అధ్వర్యంలో ప్రారంభించారు. ప్రభుత్వ సహకారంతో నిర్మితమవుతున్న ఈ భవనం మహిళల అభివృద్ధికి, మహిళా సంఘాల కార్యకలాపాలకు కేంద్రంగా నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్లు రమేష్, అలివేలమ్మ, శ్యామలమ్మ, సైదులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కొండమల్లేపల్లి ని ఒక ప్రధాన అభివృద్ధి కేంద్రంగా, డెవలప్‌మెంట్ ఏరియా గా తీర్చిదిద్దుతా



**జయభేరి, కొండమల్లేపల్లి :**

నల్గొండ జిల్లాలోనే కొండమల్లేపల్లి ని ఒక ప్రధాన అభివృద్ధి కేంద్రంగా, డెవలప్‌మెంట్ ఏరియా తీర్చిదిద్దుతామని గ్రామ సర్పంచ్ యుగంధర్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వగ్రామమైన కొండారెడ్డి పల్లిని సర్పంచ్, పాలకవర్గ సభ్యులతో కలిసి ఆయన సందర్శించారు. అక్కడ జరుగుతున్న అభివృద్ధి పనులను, మౌలిక వసతుల కల్పనను వారు క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ కొండారెడ్డిపల్లి తరహాలోనే కొండమల్లేపల్లిలోనూ ఆధునిక వసతులు కల్పించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోనే అతిపెద్ద వాణిజ్య, నివాస కేంద్రంగా ఎదుగుతున్న ఈ ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలుపుతామని పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి గ్రామాన్ని ఆదర్శంగా మారుస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పాలకవర్గ సభ్యులు, కర్ణాకర్, నరేష్, బిజిలి లింగం ,శ్రీను, వెంకట్ ,కొండల్ ఇతర ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ చైతన్యం ఏమైంది ?

- ..బరిగేసి కొట్లాడే సమాజం ఎందుకు నిర్వీర్యం అవుతుంది
- చట్టం కూడా ఉన్నవాడి చుట్టంలా మారింది.. ఇది సమాజానికి మంచిది కాదు
- పేదవాడికి న్యాయం మీద నమ్మకం పోయింది
- రాబోయేకాలంలో.. బీసీలలో ఐక్యత పెరగాలి... జాతిని కదిలించాలి
- అదరినీ కలుపుకొని పోయి సమాజాన్ని నడిపించాలి
- మాది మాకు కావాలని అడుగుతున్నాం తప్ప.. మీది మాకు కావాలని అడగడం లేదు?
- మల్కాజ్ గిరి ఎంపి ఈటల రాజేందర్




**జయభేరి, హైదరాబాద్, ఫిబ్రవరి 27 :**

తెలంగాణ చైతన్యం ఏమైంది ? ..బరిగేసి కొట్లాడే సమాజం ఎందుకు నిర్వీర్యం అవుతుంది.చట్టం కూడా ఉన్నవాడి చుట్టంలా మారింది.. ఇది సమాజానికి మంచిది కాదు. పేదవాడికి న్యాయం మీద నమ్మకం పోయింది. రాబోయేకాలంలో.. బీసీలలో ఐక్యత పెరగాలి... జాతిని కదిలించాలి. అదరినీ కలుపుకొని పోయి సమాజాన్ని నడిపించాలి. మాది మాకు కావాలని అడుగుతున్నాం తప్ప.. మీది మాకు కావాలని అడగడం లేదు ? మల్కాజ్ గిరి ఎంపి ఈటల రాజేందర్ ప్రశ్నించారు. ఇందిరా పార్క్ వద్ద బిసి ల ధర్నాలో పాల్గొని ప్రసంగించారు. బీసీ ఉద్యమాలు, చేస్తున్న సామాజిక చైతన్యం ఒకణ్ణి గద్దె దింపి ఇంకొకణ్ణి ఎక్కించడానికి పనికి వస్తున్నాయి తప్ప మన ఆశయం నెరవేరడం లేదు. ఇంత జనాభా ఉన్న బీసీలు ఒకనికి దరఖాస్తు ఇచ్చుడు ఎందుకు ? బుచ్చగాళ్ల లెక్క అడుక్కోవడం ఎందుకు ? నీ రాజ్యం నువ్వు ఏలుకో అనే నినాదం వచ్చింది. ఎక్కడ ఉన్నా నా తపన ఈ వర్గాలకు మేలు జరగాలనే. కేంద్రంలో కూడా ఒక బీసీ మంత్రిత్వ శాఖ రావాలన్నారు.. చట్టసభల్లో రిజర్వేషన్లు రావాలి. బీసీల ఉద్యమానికి నా పూర్తి సంఘీభావం. ఎన్నికల్లో డబ్బులున్నోడికే టికెట్ ఇస్తాం అనడం దురదృష్టం. బీసీల బడ్జెట్ లెక్కలు అన్నీ చిరంజీవి గారు చెప్పారు. ఎన్ని ప్రభుత్వాలు మారినా మన జీవితాలు మాత్రం మారడం లేదు. ర్పొరేషన్లు ఏర్పాటు చేస్తేనే సంబరపడ్డాం.. పూలువేశాం, పాలాభిశేకాలు చేశాం కానీ పాలు వేస్ట్ అయ్యాయి, పూలు వేస్ట్ అయ్యాయి. బడ్జెట్ కేటాయించగానే హారతులు పట్టాము.. కానీ కార్పొరేషన్లకు ఐదు పైసలు కూడా ఖర్చు చేయలేదు. నోరులేని కులాలకు ఖర్చు చేయకుండా మోసం చేస్తున్నారని విమర్శించారు.. సంక్షేమం చేయకుండా మొండి చెయ్యి చూపించారు. మన ఉద్యమాలు, మనం చేస్తున్న సామాజిక చైతన్యం ఒకణ్ణి గద్దె దింపి ఇంకొకణ్ణి ఎక్కించడానికి పనికి వస్తున్నాయి తప్ప మన ఆశయం నెరవేరడం లేదు. అంతిమ లక్ష్యం చేరుకోవడం లేదు. ఇంత జనాభా ఉన్న బీసీలు ఒకనికి దరఖాస్తు ఇచ్చుడు ఎందుకు ? బుచ్చగాళ్ల లెక్క అడుక్కోవడం ఎందుకు ? నీ రాజ్యం నువ్వు ఏలుకో అనే నినాదం వచ్చింది. అందుకోసం ప్రయత్నం మొదలైంది. మనకు మద్దతుగా ఆయన రాకపాయే.. ఈయన రాకపాయే అని అనుకుంటున్నారు.. కింద పొగపెడితే అందరూ వస్తారన్నారు.. శశభిషలు లేవు. లెఫ్ట్ ఉన్నా, రైట్ ఉన్నా కొట్లాట మాత్రం ఆగదు. న్యాయం ధర్మం ప్రజాస్వామ్యం మన వాటా కోసం బరిగీసి కొట్లాడే బిడ్డలకు నా సంపూర్ణ మద్దతు ఎప్పడు ఉంటుందన్నారు.. రాజ్యం ఎవరి చేతిలో ఉంటే వాడికే ఊడిగం చేస్తుందని అంబేద్కర్ గారు చెప్పారు. వడ్డించేవాడు మనవాడు కాకపోతే ఎక్కడ కూర్చున్నా ఏమీ రాదు. ప్రభుత్వం ఉన్నది పేదలకోసం. సమస్త సంపద సమస్త ప్రజల అవసరాలు తీర్చాలనేది రాజ్యాంగ స్ఫూర్తి. కానీ అది అమలుకావడం లేదు. అంబేద్కర్ కలలు నిజం కాలేదు. మనం ఎవరికీ వ్యతిరేకం కాదు.రాజ్యాంగ స్ఫూర్తికి వ్యతిరేకంగా పాలన చేస్తున్న వారి మీదనే మన వ్యతిరేకత అన్నారు.. మన ఉద్యమంలో మాట్లాడే భాష, వ్యవహరిస్తున్న తీరు వల్ల మనకు జరిగే ప్రయోజనం ఎంతో తెలియదు కానీ.. మనవల్ల వాళ్లు ఐక్యం అవుతున్నారు. సమాజాన్ని మెప్పించే పని జరగాలి తప్ప సమాజం నుండి వేరుపడేలా మన భాష ఉండకూడదు. ఈకాలంలో కూడా కుమ్మెరలో జరిగిన సంఘటన సభ్యసమాజాన్ని తలదించుకొనేలా చేస్తున్నాయి. ఇలాంటివి ప్రజాస్వామ్యానికే దురదృష్టకర మన్నారు.



# "కవిత"పై అక్రమ కేసుకు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు


- కడిగిన ముత్యంలా బయటపడిన జాగృతి చైర్మన్ కవిత
- జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షులు కొట్టాల యాదగిరి ముదిరాజ్

**జయభేరి, గజ్వేల్, ఫిబ్రవరి 27 :**

లిక్కర్ కేసులో జాగృతి వ్యవస్థాపకురాలు కల్వకుంట్ల కవిత కడిగిన ముత్యంలా బయటపడగా, ఆమె పడిన మానసిక క్షోభకు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షులు, హైకోర్టు న్యాయవాది కొట్టాల యాదగిరి ముదిరాజ్ పేర్కొన్నారు. శుక్రవారం రౌస్ఎవెన్యూ కోర్టు కవితను నిర్దోషిగా ప్రకటించగా, ఆమెపై సిబిఐ మోపిన అభియోగాలన్నింటిని కొట్టివేసినట్లు తెలిపారు. సిబిఐ ప్రత్యేక కోర్టు జడ్జి జితేందర్ సింగ్ ఇచ్చిన తీర్పుతో ప్రజలకు చట్టాలు, కోర్టులపై మరింత నమ్మకం పెరిగిందని అన్నారు. కవితకు కోర్టు క్లీన్ చిట్ ఇవ్వడంతో ఎలాంటి సాక్షాదారాలు లేకుండా సిబిఐ అక్రమంగా లిక్కర్ కేసు నమోదు చేసినట్లు అర్థమవుతుందని విమర్శించారు. సిబిఐ వంటి రాజ్యాంగ సంస్థ వత్తడిలతో కవితపై అక్రమంగా కేసు పెట్టి జైలు పాలు చేయడం సిగ్గుచేటు కాగా, ఇందులో ఉన్న సూత్రధారులు, పాత్రధారులకు తగిన బుద్ధి చెప్తామని చెప్పారు. రాష్ట్రంలో జాగృతి మరింత ఉత్సాహంతో పనిచేయనుండగా, బీసీల హక్కుల సాధన, 42 శాతం రిజర్వేషన్ తదితర అంశాలపై రాజీలేని పోరాటం చేస్తామని వివరించారు.

# చెక్కుతో పాటు తులం బంగారం ఇవ్వాలి

- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి
- కల్యాణ లక్ష్మి, షాది ముభారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం లో పాల్గొన్న ఎమ్మెల్యే



**జయభేరి, ఉప్పల్ :**

ఉప్పల్ మునిసిపల్ కార్యాలయంలో ఉప్పల్ మండలానికి చెందిన 151 కల్యాణ లక్ష్మి మరియు షాది ముభారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని లబ్ధదారులకు చెక్కులు పంపిణీ చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెక్కుల పంపిణీ కార్యాలయం పారదర్శకంగా జరగాలి అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పిన విధంగా లక్ష నూట పదహారు రూపాయలతో తులం బంగారం ఇవ్వాలి అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో MRO Pool Singh BRS పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వాసవి మాత పల్లకి సేవ

**జయభేరి, దేవరకద్ర :**



మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో శుక్రవారం రాత్రి వాసవి మాతా పల్లకి సేవ పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రతి శుక్రవారం వాసవి మాత పల్లకి సేవ కార్యక్రమాన్ని దేవాలయంలో ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. అందులో భాగంగానే ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు.

దేవస్థానం ప్రధాన అర్చకుడు తరిమల హరి శంకర శర్మ ఆధ్వర్యంలో ఈ పూజా కార్యక్రమాన్ని సాంప్రదాయ రీతిలో ఉదయం 8:30 గంటలకు అమ్మవారికి అభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే అమ్మవారి శ్రీ చక్రాలకు కుంకుమార్చన కార్యక్రమాన్ని, లలితా సహస్రనామ పారాయణం,అమ్మవారికి మహా మంగళ హారతి నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. పూజా కార్యక్రమానికి హాజరైన భక్తులకు అల్పాహారం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షు కల్వ కన్నయ్య శెట్టి,జిల్లా మహిళా సంఘం అధ్యక్షురాలు గుద్దేటి మంజుల రాణి ,జిల్లా విశ్వహిందూ పరిషత్ మాజీ అధ్యక్షులు గుద్దేటి చంద్రయ్య, యువజన సంఘం అధ్యక్షుడు దోమ హరికాంత్ లతో పాటు స్థానిక ఆర్యవైశ్యులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎన్ఎమ్ఎమ్ఎస్ ఫలితాలో సత్తాచాటిన చిట్యాల లిఖిత్ శ్రీ హర్ష

**జయభేరి, వెంకటాపురం :**



జాతీయ ఆదాయ ఆధారిత ప్రతిభా స్కాలర్షిప్ (NMMS) ఫలితాల్లో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి చిట్యాల లిఖిత్ శ్రీ హర్ష అద్భుత ప్రతిభ కనబరిచి స్కాలర్‌షిప్‌కు ఎంపికయ్యారు.

ఈ స్కాలర్ షిప్ కు ఎంపిక అయిన చిట్యాల లిఖిత్ శ్రీహర్షను పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పలువురు లిఖిత్ శ్రీహర్షను అభినందించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు జివివి సత్యనారాయణ విద్యార్థిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ..లిఖిత్ శ్రీ హర్ష మొదటి నుండి చదువులో ఎంతో చురుగ్గా ఉండేవారని, క్రమశిక్షణతో కూడిన కఠిన శ్రమ వల్లే ఈ విజయం సాధ్యమైందని కొనియాడారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు జాతీయ స్థాయి పోటీ పరీక్షల్లో ఇలాంటి విజయాలు సాధించడం గర్వకారణమని ఆయన పేర్కొన్నారు.

ఈ విజయం సాధించిన లిఖిత్ సాయి హర్షను,అతనికి మార్గదర్శకత్వం వహించిన ఉపాధ్యాయ బృందాన్ని, వారి తల్లిదండ్రులను అభినందించారు.విద్యార్థి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బి జయరాం,బి నాగమణి,సిహెచ్ఎస్ నరసింహారావు,రామకోటి, తల్లిదండ్రులు చిట్యాల చక్రిరోజా తదితరులు పాల్గొన్నారు.

# లాల్ గడి మలక్ పేట్ గ్రామంలో పర్యటించిన మున్సిపల్ చైర్మన్


- పెండింగ్ లో ఉన్న సమస్యలు దశల వారీగా పరిష్కరిస్తామన్న : చైర్మన్ కంఠం శిరీష కృష్ణారెడ్డి

**జయభేరి, శామీర్ పేట్:**



అలియాబాద్ మున్సిపాలిటీ పరిధిలో పెండింగ్ లో ఉన్న సమస్యలను దశల వారీగా పరిష్కరిస్తామని మున్సిపల్ చైర్మన్ కంఠం శిరీష కృష్ణారెడ్డి అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని లాల్ గడి మలక్ పేట లో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు పర్యటించారు. అనంతరం పలు వార్డుల్లో పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంచినీటి సమస్య పరిష్కారం కోసం నూతనంగా బోర్లు వేయించి, డ్రైనేజీ సమస్య పరిష్కారం కోసం పైప్ లైన్ పనులకు శ్రీకారం చుట్టారు. గ్రామంలోనీ అన్ని వార్డుల్లో పర్యటించి, పెండింగ్ లో ఉన్న సమస్యలను సాధ్యమైనంత తొందరలో పరిష్కరిస్తామని ఈ సందర్భంగా. మున్సిపల్ చైర్మన్ హామీ ఇచ్చారు . ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కన్ రెడ్డి మాలతీ మాధవరెడ్డి, 6వ వార్డు కౌన్సిలర్ కైరా గణేష్, 14వ వార్డు కౌన్సిలర్ బండారీ మౌనిక బాబు, 15వ వార్డు కౌన్సిలర్ తలారి స్వప్న రాంప్రసాద్, 16వ వార్డు కౌన్సిలర్ చీదు వనజ శ్రీనివాస్ రెడ్డి, కమిషనర్ చంద్రశేఖర్, ఏఈ సన, మాజీ సర్పంచ్ చీదు శ్రీనివాస్ రెడ్డి, పలువురు నాయకులు పాల్గొన్నారు.

# కుర్రాళ్లకు పిచ్చెక్కించిన హీరోయిన్..




తెలుగులో వాన సినిమాతో అందరి దృష్టిని ఆకర్షించింది మీరా చోప్రా. ఆ తర్వాత పవన్ కళ్యాణ్ నటించిన బంగారం సినిమాలో నటించింది. అందం, అభినయంతో మెప్పించి నప్పటికీ ఈ బ్యూటీకి తెలుగులో అంతగా అవకాశాలు రాలేదు. ఎస్. జె. సూర్య నటించిన 'అన్బే ఆరుయిరే' చిత్రం 2005లో విడుదలైంది. ఈ చిత్రం ద్వారా కథానాయికగా మీరా చోప్రా తమిళ సినిమాలో నటిగా అడుగు పెట్టింది. ఇప్పుడు, ఆమె గుర్తుపట్టలేని ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఢిల్లీలో చదువుకున్న నటి మీరా చోప్రా బాలీవుడ్ నటి ప్రియాంక చోప్రాకి బంధువు. నటి ప్రియాంక చోప్రా మొదటి సినిమా కూడా తమిళంలోనే. అదేవిధంగా, మీరా చోప్రా కూడా తమిళంలో తన మొదటి సినిమా ఇచ్చింది. 'అన్బే ఆరుయిరే' సినిమా తర్వాత, పవన్ కళ్యాణ్ నటించిన 'బంగారం' అనే తెలుగు సినిమాలో నటించింది. తెలుగులో కంటే ఎక్కువగా తమిళంలో వరుస సినిమాలతో అలరించింది. శింబు నటించిన 'కాళై' చిత్రం మీరా చోప్రా కెరీర్‌లో ల్యాండ్‌మార్క్ చిత్రంగా నిలిచింది. తెలుగు, కన్నడ, హిందీ చిత్రాల్లో నటించింది. మీరా చోప్రా చివరిగా 2015లో భరత్ నటించిన 'ఖిల్లాడి' చిత్రంలో నటించింది. ఆ తర్వాత ఆమె తమిళ సినిమాల్లో ఏ సినిమాలోనూ నటించలేదు. ఇప్పుడు 42 ఏళ్ల వయసులో, ఆమె తమిళ సినిమాలోకి రీఎంట్రీ ఇస్తుంది. అయితే హీరోయిన్ గా కాదు.. నిర్మాతగా. విజయ్ సేతుపతి, అరవింద్ స్వామి నటించిన 'గాంధీ టాక్స్' చిత్రాన్ని నటి మీరా చోప్రా నిర్మించారు, ఈ చిత్రం జనవరి 30న విడుదలైంది. భవిష్యత్తులో ఆమె తమిళ చిత్రాలలో నటించవచ్చని అంటున్నారు. ఇన్‌స్టాగ్రామ్‌లో యాక్టివ్‌గా ఉండే మీరా చోప్రా తాజా ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.



# దళపతి 'విడాకుల' వివాదం.. విడాకులు కోరుతూ కోర్టుకెక్కిన భార్య సంగీత

టీవీకే పార్టీ అధ్యక్షుడు, అగ్రహీరో దళపతి విజయ్ వ్యక్తిగత జీవితంలో అనుకోని సంక్షోభం ఎదురైంది. ఆయన భార్య సంగీత తమిళనాడు చెంగల్పట్టు కుటుంబ సంక్షేమ కోర్టులో విడాకుల పిటిషన్‌ను దాఖలు చేశారు. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ముంగిట ఇదొక అనూహ్య పరిణామంగా భావిస్తున్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో టీవీకే పార్టీ గణనీయంగా ఓట్లను సాధించనుందని, కింగ్‌మేకర్‌గా అవతరించే అవకాశం ఉందని పలు సర్వేలు స్పష్టం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో విడాకుల కోసం దళపతి విజయ్ భార్య కోర్టుకెక్కడం సంచలనంగా మారింది. విజయ్‌సంగీత 1999లో వివాహం చేసుకున్నారు. ఈ దంపతులకు కుమారుడు జాసన్ సంజయ్, కుమార్తె దివ్య ఉన్నారు. దాదాపు రెండేళ్ల నుంచి దంపతులిద్దరూ విడివిడిగా ఉంటున్నట్లు తెలిసింది. ఓ హీరోయిన్‌తో విజయ్ వివాహేతర సంబంధాన్ని కొనసాగిస్తున్నాడని, గత కొన్నేళ్లుగా ఈ విషయంలో ఇద్దరి మధ్య మనస్పర్థలు తలెత్తాయని, ఎన్నోమార్లు అభ్యర్థించినా విజయ్ సదరు నటితో సంబంధాన్ని వదులుకోలేదని సంగీత తన పిటిషన్‌లో పేర్కొన్నది. ఆ నటితో కలిసి విజయ్ అనేక పర్యాయాలు విదేశీ యాత్రలు చేశారని, టూర్ ఫొటోలను ఆ నటి సోషల్‌మీడియాలో పోస్ట్ చేసేదని, ఇలాంటి చర్యలు తనతో పాటు పిల్లలను క్షోభకు గురిచేశాయని సంగీత పిటిషన్‌లో వెల్లడించింది. ఏప్రిల్ 20న ఈ కేసు విచారణకు రానుంది.

# ఉస్తాద్ హంగామా




అగ్ర కథానాయకుడు పవన్‌కల్యాణ్ నటిస్తున్న పానిండియా మాస్ ఎంటర్‌టైనర్ 'ఉస్తాద్ భగత్‌సింగ్' మార్చి 26న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా నిర్మాతలు ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఇందులో భాగంగా ఈ సినిమాకు చెందిన కొత్త పోస్టర్‌ని విడుదల చేశారు. హ్యాట్ ధరించి స్టైలిష్‌గా కనిపిస్తున్న పవన్‌కల్యాణ్‌ని ఈ పోస్టర్‌లో చూడొచ్చు. విడుదలైన తక్షణమే ఈ పోస్టర్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఇప్పటికే విడుదలైన రెండు పాటలు చార్ట్‌బస్టర్లుగా నిలిచాయనీ, ఈ రెండు పాటలూ పవర్‌స్టార్ ఆరాను ఆవిష్కరిస్తూ, అభిమానుల్ని ఆకట్టుకుంటున్నాయని మేకర్స్ ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మునుపెన్నడూ చూడని కొత్త అవతారంలో ఈ సినిమాలో వపన్‌కల్యాణ్ కనిపిస్తారని, త్వరలోనే ఈ సినిమాకు చెందిన 40 సెకన్ల గ్లింప్స్‌ని విడుదల చేయనున్నామని మేకర్స్ తెలిపారు. ఈ సినిమా స్థాయినీ, కథలోని తీవ్రతనూ ఈ గ్లింప్స్ ఆవిష్కరిస్తుందని వారన్నారు. శ్రీలీల, రాశీఖన్నా కథానాయికలుగా నటిస్తున్న ఈ చిత్రంలో పార్థిబన్ ప్రత్యేక పాత్ర పోషిస్తున్నారు. ఈ చిత్రానికి కథనం: కె.దశరథ్, రమేష్‌రెడ్డి, సంగీతం: దేవిశ్రీ ప్రసాద్, దర్శకత్వం: హరీశ్‌శంకర్, నిర్మాతలు: నవీన్ యర్నేని, రవిశంకర్ యలమంచిలి, నిర్మాణం: మైత్రీమూవీమేకర్స్.

# డబుల్ ఫన్.. ఓటీటీలోకి వచ్చేసిన 'హాట్ స్పాట్ 2



2024లో బాక్సాఫీస్ వద్ద, ఓటీటీలో వైవిధ్యమైన కంటెంట్‌తో సంచలనం సృష్టించిన చిత్రం 'హాట్ స్పాట్'. ప్రముఖ తెలుగు స్ట్రీమింగ్ ప్లాట్‌ఫామ్ 'ఆహా'లో విడుదలై, విమర్శకుల ప్రశంసలతో పాటు ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందనను దక్కించుకుంది. ఇప్పుడు అదే ఉత్సాహంతో, ప్రేక్షకులకు రెట్టింపు వినోదాన్ని పంచడానికి సిద్ధమైంది దీని సీక్వెల్ 'హాట్ స్పాట్ 2 మచ్'. విలక్షణ దర్శకుడు విఘ్నేష్ కార్తిక్ ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. సమకాలీన సమాజంలో జరుగుతున్న వాస్తవ సంఘటనలను ఆధారంగా చేసుకుని, ఆలోచింపజేసే కథాంశాలతో ఈ సీక్వెల్‌ను రూపొందించారు. కేవలం వినోదం మాత్రమే కాకుండా, సమాజంలోని కొన్ని సున్నితమైన అంశాలను ఎత్తిచూపుతూ ఈ సినిమా ఉండబోతోందని చిత్ర బృందం ధీమా వ్యక్తం చేస్తోంది. ఈ చిత్రంలో ప్రియా భవాని శంకర్ ప్రధాన పాత్రలో నటిస్తుండగా.., ఎం.ఎస్. భాస్కర్, తంబి రామయ్య, అశ్విన్ కుమార్, ఆదిత్య భాస్కర్ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. అనిల్ రెడ్డి ఎం, ముని చంద్రారెడ్డి ఎన్, ఇందుకుమార్ ఎం. నిర్మించారు. ఈ చిత్రం నేడు నేరుగా 'ఆహా' వేదికగా విడుదలయ్యింది. మొదటి భాగం సృష్టించిన ఇంపాక్ట్‌తో, ఈ సీక్వెల్‌పై సినీ వర్గాల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. బోల్డ్ అండ్ సోషల్ మెసేజ్ ఓరియెంటెడ్ కథలను ఇష్టపడే ప్రేక్షకులకు 'హాట్ స్పాట్ 2 మచ్' ఒక మంచి ఆప్షన్ కానుంది.

# పెళ్లికి ముందే ప్రెగ్నెంట్..



తెలుగు సినీరంగంలో తక్కువ సమయంలోనే మంచి గుర్తింపు తెచ్చుకున్న హీరోయిన్స్ చాలా మంది ఉన్నారు. ఆ తర్వాత వరుస అవకాశాలు అందుకుంటున్న సమయంలోనే ఇండస్ట్రీకి దూరమయ్యారు. ఇప్పుడు మనం మనం మాట్లాడుకుంటున్న హీరోయిన్ సైతం ఆ జాబితాలోకి చెందినవారే. ఆమె మరెవరో కాదు. అమలా పాల్. అల్లు అర్జున్ సరసన ఇద్దరమ్మాయిలతో, రామ్ చరణ్ జోడిగా నాయక్ చిత్రాల్లో నటించి మెప్పించింది. కానీ కెరీర్ మంచి ఫాంలో ఉన్నప్పుడే పెళ్లి చేసుకుంది. ఆ తర్వాత భర్తతో విడాకులు వ్యక్తిగత జీవితంలో సమస్యలతో ఇండస్ట్రీకి దూరంగా ఉండిపోయింది. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో తన లైఫ్ గురించి మాట్లాడుతూ.. తన పెళ్లి గురించి ఓ జ్యోతిష్యుడు ముందే ఊహించారని అన్నారు. ఆ సమయంలో తనకు బాయ్ ఫ్రెండ్ కూడా లేరని.. ఆ తర్వాతే జగత్ దేశాయ్ తో పరిచయం ప్రేమ, పెళ్లి, ప్రెగ్నెన్సీ అన్నీ త్వరగా జరిగిపోయాయని తెలిపింది. ఒక జ్యోతిష్యుడు తనను కలిసి త్వరలోనే ఆమెకు వివాహం జరుగుతుందని చెప్పారట. ఆ సమయానికి తనకు బాయ్ ఫ్రెండ్ కూడా లేదని.. అసలు పెళ్లి ఎలా జరుగుతుంది అని అనుకున్నానని ఆమె అన్నారు. ఆ తర్వాత జగత్ దేశాయ్ తో పరిచయం ప్రేమ, పెళ్లిగా మారిందని అన్నారు. గత్ దేశాయ్ తో ప్రేమలో ఉన్నప్పుడే ఆమె ప్రెగ్నెంట్ అయ్యారు. ఆ పరిస్థితుల్లోనే వివాహం చేసుకున్నారు. తమ జీవితంలో ఇవన్నీ త్వరగా జరిగిపోయానని తెలిపింది. ఇప్పుడు ఆలోచిస్తే ఆశ్చర్యంగా ఉంటుందని చెప్పుకొచ్చారు. ప్రస్తుతం ఆమె సినిమాలకు దూరంగా ఉంటుంది.

Printed and Published, Editor & Owned by **MOTHE RAGHU THIRUPATHI REDDY**, Printed at Hamara Warangal Printers and Graphics, # 25-8-182, Babuji Nagar, Kazipet, Warangal, Telangana - 506003. Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500 039. **Cell: 9391 544 889. PRGI No: TGTEL/25/A0314.** email: **jayabherinews@gmail.com, www.jayabheridaily.com**